# కర్నూలు | నంద్యాల వార్త

6 డిసెంబర్ , 2024 శుక్రవారం పేజీలు 4


## అమరావతి నిర్మాణానికి.. మంత్రాలయం పీఠాధిపతి విరాళం

- రూ.50 లక్షల చెక్కును సిఎంకు అందజేత
- చంద్రబాబు,లోకేష్‌కు ప్రత్యేక అశీర్వచనాలు



**మంత్రాలయం,డిసెంబర్ 5, ప్రభాతవార్త:** ఏపిరాష్ట్ర రాజధాని నగరమైన అమరావతి నిర్మాణానికి మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు గురువారం రూ.50 లక్షల విరాళం అందించారు. అమరావతిలోని సిఎం క్యాంపు కార్యాలయంలో పీఠాధిపతి సిఎం చంద్రబాబునాయుడిని ప్రత్యేకంగా కలిసి ఈ విరాళం నగదు చెక్కును అందజేశారు. అమరావతి నిర్మాణంలో తమవంతు సాయంగా ఈవిరాళం అందించినట్లు పీఠాధిపతి తెలియజేశారు. అనంతరం సిఎం చంద్రబాబు,మంత్రి నారా లోకేష్‌కు శ్రీ రాఘవేంద్రస్వామి మెమెంటోలను అందజేశారు. పట్టువస్త్రాలు,పరిమళ ప్రసాదం,ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ప్రత్యేకంగా ఆశీర్వదించారు.వీరివెంట ఏఏఓ మాధవశెట్టి, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి తదితరులు ఉన్నారు.



## బీవీ స్మాకర క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

-గత వైసీపీ ప్రభుత్వం క్రీడలకు కూడా రాజకీయం చేసింది

**ఎమ్మిగనూరు డిసెంబరు 5 ప్రభాతవార్త**

ప్రతి ఏడాది జరిగే శ్రీ నీలకంటేశ్వర స్వామి జాతర సందర్భంగా మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి స్మారక అంతరాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే డా.బీవీ జయనాగేశ్వరరెడ్డి అట్టహాసంగా ప్రారంభించారు.ముందుగా మాజీ సీఎం ఎన్టీఆర్,మాజీ మంత్రి బీవీ మోహన్‌రెడ్డి చిత్రపటాలకు పూలమలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్‌లు ఎమ్మెల్యే డా.బీవీ జయనాగేశ్వరరెడ్డి భారీ గజమాలతో సన్మానించారు.అనంతరం ఎమ్మెల్యే డా.బీవీ జయనాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ గత 8 ఏళ్ల నుండి బీవీ మోహన్ రెడ్డి స్మాకర క్రికెట్ టోర్నమెంట్ ను ఎమ్మిగనూరు క్రీడాకారుల కోసం నిర్వహిస్తున్నామని తెలిపారు.2019 వైసీపీ అధికారం వచ్చాక క్రీడా పోటీలకు కూడా రాజకీయం చేసిందని మండిపడ్డారు.టోర్నమెంట్ నిర్వహించడానికి వైసీపీ మైదానం కూడా ఇవ్వలేదన్నారు.క్రీడాకారులు ప్రోత్సహించాలంటే ఒక టీడీపీ ప్రభుత్వంతో సాధ్యమవుతుందని అన్నారు.ప్రతి క్రీడాకారుడు ఓటమి గెలుపును సమానంగా స్వీకరించి ముందుకు పోవాలని సూచించారు.ఎమ్మిగనూరు క్రీడాకారుల పాటు అంతరాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్‌లో దాదాపు 136 జట్లు రావడం సంతోషకరమన్నారు.రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలని క్రీడాకారులను సూచించారు.అనంతరం ఎమ్మెల్యే బీవీ క్రికెట్ అడి టోర్నమెంట్‌ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజర్లు సురేష్ చౌదరి, రంగస్వామిగౌడ్, దోమ భీమేష్,ముల్లా జహీర్ అహ్మద్,భార్గవ్ యాదవ్,బసరుకోట వీరేంద్ర,కృష్ణ తేజ నాయుడు,సోగనూరు రాఘవేంద్ర, శంకర్‌గౌడ్, అమనుల్లా, యు,రఘు,నాగలదిన్నె సుధీర్,టీడీపీ నాయకులు పాల్గోన్నారు.



## మద్యంషాప్ వ్యాపారాల్లో.. పరేషాన్..!

- ఎమ్మార్పీ ధర పై కాకుండా ఇష్యూ ధర పై కమిషన్ చెల్లిస్తున్న ప్రభుత్వం
- రోజుకు రూ.30 నుండి రూ.35వేల దాకా ఆదాయం వస్తే గిట్టుబాటు
- మద్యం దుకాణాల్లో అంతగా జరగని వ్యాపారం
- ఏరులైపారుతున్న కర్ణాటక మద్యం
- ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోని సంబంధిత అధికారులు
- తూతూ.. మంత్రంగా దాడులు..





ప్రభుత్వం ప్రైవేట్ మద్యం షాప్‌లు అనేసరికి ఎగబడి మద్యం దుకాణాలను కైవసం చేసుకున్న మద్యం దుకాణదారులు ప్రస్తుతం వస్తున్న లాభ నష్టాలు బేరిజు వేసుకుని పరేషాన్ చెందుతున్నారు. మద్యం దుకాణాలను చేజిక్కిచుకున్న వ్యాపారులకు రోజుకు రూ.30 నుండి రూ.35వేలు ఆదాయం వస్తేనే గిట్టుబాటు అవుతుంది. అయితే ఆలూరు మద్యం వ్యాపారులకు మాత్రం వ్యాపారం జరగకపోవడంతో లబోదిబోమంటున్నారు. అయితే ఇందులో పోటీపడి చేజిక్కిచుకున్న షాప్‌ను ఇలా నష్టాలబాటలో నడిపించాల్సి వస్తుందని ఊహించలేదని కొందరు వాపోతున్నారు.

**ఆలూరు రూరల్, డిసెంబర్5, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు నెలలో నూతన మద్యం విధానం అమలులోకి తీసుకువచ్చింది. గత ప్రభుత్వంలో ప్రభుత్వమే మద్యం దుకాణాలను నిర్వహిస్తే ప్రస్తుత ప్రభుత్వం పాత విధానాలకు చెల్లుచీటి పలికి కొత్త ఎక్సైజ్ విధానం అమలులోకి తీసుకువచ్చింది. కొత్త ఎక్సైజ్ విధానం ప్రకారం రెండేళ్లపాటు మద్యం దుకాణాలు ప్రైవేట్ వ్యక్తుల చేతిలో ఉంటాయి. మద్యం దుకాణాలను కైవసం చేసుకున్న వ్యాపారులు ప్రభుత్వానిక లైసెన్స్ ఫీజు, బ్యాంకు ష్యూరిటీ చెల్లించి మద్యం వ్యాపారం చేసుకునే అవకాశం కల్పించింది. మద్యం షాప్‌ను ఎలాగైనా దక్కించుకుంటే రెండేళ్లల్లో భారీగా ఆదాయం పొందవచ్చని కొంత మంది రూ.5ల నుండి రూ.10ల వడ్డీకి డబ్బులను బయట తీసుకుని రెండు షాప్‌లకుగాను దాదాపు 30మంది దాకా పోటీపడగా ఆలూరులో మాత్రం ఇద్దరికి మాత్రమే అదృష్టం వరించింది. అయితే వారిద్దరు షాప్‌లు దక్కించుకుని ప్రస్తుతం షాప్‌ల నుండి వస్తున్న ఆదాయ వ్యవయాలు లెక్కలు వేసుకుని నోళ్ల వెల్లబెడుతున్నారు. లాటరీలో మద్యం షాప్‌లు దక్కించుకున్న ఆనందంలో తమను అదృష్ట దేవత వరించిందని ఈ రెండేళ్లపాటు భారీగా డబ్బులు ఆర్జించుకోవచ్చని సంబరపడ్డారు. ప్రైవేట్ మద్యం షాప్‌లు కావడంతో ఒక్కొక్క మద్యం షాప్ యజమానికి కొత్తగా ప్రారంభించిన మద్యం దుకాణానికి దాదాపుగా రూ.20లక్షల నుండి రూ.30లక్షల దాకా పెట్టుబడి పెట్టారు. ప్రభుత్వం మద్యం షాప్ కోసం జారీ చేసిన నోటిఫికేషన్‌లో మద్యం షాప్ కేటాయించబడిన వ్యాపారుడికి 20శాతం వరకు లాభం ఉంటుందని పేర్కొనడంతో ఈ మేరకు లెక్కలు వేసుకుని వ్యాపారులు వారి సొంత ఇల్లు, పొలాలు తాకట్టుపెట్టి మరీ ఎగబడి మద్యం షాప్‌లు కైవసం చేసుకునేందుకు పోటీపడ్డారు. షాప్‌లు దక్కించుకున్న అనంతరం ప్రభుత్వం జారీచేసిన నోటిఫికేషన్‌లో మద్యం సీసా పై 20శాతం లాభం ఇస్తామని పేర్కొనడం జరిగింది. మద్యం ఎమ్మార్పీ ధరల కాదని స్పష్టం చేసింది. మద్యం ఇష్యూ ధర పై ప్రభుత్వం మళ్లీ పన్నులు, ఇతర పన్నులు వసూళ్లు చేస్తుండడంతో మద్యం దుకాణాదారులకు 10 నుండి 12శాతం ఆదాయం మాత్రమే ప్రస్తుతం లభిస్తుంది. ఈ లెక్కన రోజుకు ఆలూరులో ఒక్కొక్క మద్యం షాప్‌కు రూ.3లక్షల నుండి రూ.5లక్షల వరకు వ్యాపారం జరిగితే వ్యాపారికి రోజుకు రూ.30వేల నుండి రూ.35వేల వరకు ఆదాయం వస్తుంది. ఒక మద్యం షాప్‌కు రోజుకు రూ.30వేలు ఆదాయం లభిస్తే నెలకు రూ.9లక్షలు లభిస్తుంది. అంటే రెండు నెలకు రూ.2లక్షల ఆదాయం ఉంటుంది. ఇందులో ప్రభుత్వానికి రెండు నెలలకు ఒకసారి రూ.11లక్షలు లైసెన్స్ ఫీజు...

• వివరాలు 2లో

## జీడీపీకి ఎల్లెల్సీ నీరు మళ్లింపు

**గోనెగండ్ల డిసెంబరు 5 ప్రభాతవార్త**

గాజులదిన్నె ప్రాజెక్టు కు తుంగభద్ర దిగువ కాలువ నీటిని గురువారం ఇరిగేషన్ అధికారులు గోనెగండ్ల ఎసె క్రప్ చానల్ ద్వార మళ్లించారు.గోనెగండ్ల ఎల్లెల్సీ సెక్షన్‌కు ఎగువ ప్రాంతం నుంచి 220 క్యూసెక్కుల నీరు చేరుతుంది.అందులో 170 క్యూసెక్కుల నీటిని గాజులదిన్నె ప్రాజెక్టుకు విడుదల చేసి మిగిలిన 50క్యూసెక్కుల నీటిని కోడుమూరు ప్రాంతంకు ఇరిగేషన్ అధికారులు మళ్లిస్తున్నారు.అలాగే హంద్రీనీవా నుంచి రోజుకు జీడీపీ కి 40 క్యూసెక్కులు చేరుతున్నాయి.అయితే ప్రాజెక్టులో 2.2టీఎంసీల నీరు ఉంది. గతరెండు రోజుల క్రితం రబీ సీజన్ కింద గాజులదిన్నె ప్రాజెక్టు కింద ఉన్న ఆయకట్టు సాగుకు అధికారులు నీరు విడుదల చేశారు.అలాగే జీడీపీ కింద బండగట్టు, డోన్,కిష్ణగిరి, కోడుమూరు, కర్నూలు,గూడురు,బెళగల్,లద్దగిరి తదితర ప్రాంతాలకు తాగునీటి పథకాల ద్వార నీరు అందిచాల్సి ఉంది.





## చెరువులో.. అక్రమ తవ్వకాలు..!

- జెసిబి,ట్రాక్టర్లతో గరుసు తవ్వకం
- మాకు సంబంధం లేదంటున్న రెవిన్యూ అధికారులు
- కన్నెత్తి చూడని ఇరిగేషన్ అధికారులు
- చెరువుకు పొంచివున్న ప్రమాదం
- రూ.లక్షలు సంపాదిస్తున్న అక్రమార్కులు



**మంత్రాలయం,డిసెంబర్ 5,ప్రభాతవార్త:** మండల పరిధిలోని రచ్చుమర్రి, సుంకేశ్వరి గ్రామాలమధ్య ఉన్న చెరువులో యధేచ్చగా అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి. జెసిబితో ప్రతినిత్యం చెరువును తోడేస్తూ అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. చెరువు ఆనకట్ట సమీపంలోనే అక్రమార్కులు తెల్లగరుసును తవ్వేస్తూ చెరువును గుల్లచేస్తున్నారు.ఇందులో భాగంగా గురువారం సుంకేశ్వరి గ్రామానికి చెందిన రాజప్ప అనేవ్యక్తి చెరువులో తనజెసిబి,సుమారు 20 ట్రాక్టర్లతో చెరువును యధేచ్చగా తవ్వేశారు. గతరెండు రోజులుగా చెరువులో అక్రమ తవ్వకాలు జరుపుతున్నా అధికారులు పట్టించుకోవడం మానేశారు. అక్రమంగా సుంకేశ్వరి, రచ్చుమర్రి గ్రామాలకు గురుసును తరలించి సొమ్ము చేసుకుంటున్నాడు. పట్టపగలు చెరువులో అక్రమంగా గరుసును తవ్వేస్తూంటేే అడిగే నాథుడు కరువయ్యాడు.ఒక్కో గరుసు ట్రాక్టర్ సుమారు రూ.1000కు విక్రయిస్తూ రూ.లక్షలు సంపాదిస్తున్నాడు.ఈ విషయంపై రెవిన్యూ అధికారులను ప్రభాతవార్త వివరణ కోరగా చెరువు తమ పరిధిలోకి రాదని తప్పించుకున్నారు.గురురాఘవేంద్ర ప్రాజెక్ట్‌లోభాగంగా ఈ చెరువును నిర్మంచడంతో స్పందించాల్సిన ఇరిగేషన్ అధికారులు చెరువును కన్నెత్తి చూడడం మానేశారు. సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరి స్తుండడంతో చెరువు అక్రమార్కులకు వరంగా మారింది.గరుసును తోలుకోవడానికి మైనింగ్‌శాఖ అధికారుల అనుమతులు తీసుకోవాలని నిబంధనలు ఉన్నా అక్రమార్కులు మాత్రం అధికారుల అనుమతి తీసుకోకుండా యధేచ్చగా గరుసును అక్రమంగా విక్రయించి డబ్బులు సంపాదిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెరువులో అక్రమ తవ్వకాలు నివారించి,చెరువును తవ్వే అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. సంపాదిస్తున్నారు. అక్రమార్కులు చెరువులో యధేచ్ఛగా తవ్వకాలు జరుపుతుండడంతో చెరువు ఆనకట్ట తెగిపోయే ప్రమాదం ఏర్పడింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చెరువులో అక్రమ తవ్వకాలు జరుపుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.ఈ విషయంపై తహశిల్దార్ సల్కాపురం రవిని ప్రభాతవార్త వివరణ కోరగా చెరువు తమ పరిధిలోకి రాదని ఇరిగేషన్ అధికారులను అడగాలని సెలవిచ్చారు.

## భూ సమస్యలకు.. పరిష్కారం

: ఈ నెల 6 నుండి జనవరి 8 వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు

: డిసెంబర్ 7న పాఠశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలు జిల్లా కలెక్టర్



**కర్నూలు, డిసెంబర్ 05, ప్రభాతవార్త :** భూ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 6 వ తేదీ నుండి జనవరి 8 వ తేదీ వరకు రెవెన్యూ సదస్సుల నిర్వహించడం జరుగుతోందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో రెవెన్యూ సదస్సులు, మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ అంశాలపై కలెక్టర్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ఆన్లైన్ అప్డేషన్, మ్యూటేషన్, విస్తీర్ణం సమస్యలు, పాస్ పుస్తకాలు తదితర భూ సమస్యలకి సంబంధించిన అర్జీలు 70 నుండి 80 శాతం వరకు వస్తుంటాయన్నారు. ఇలాంటి భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను చేస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులకు తహసిల్దార్, వక్ఫ్ , దేవాదాయ, రిజిస్ట్రేషన్ అధికారి, మండల సర్వేయర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్, వీఆర్వోలు ఒక టీమ్‌గా వెళ్లి చేయడం జరిగిందన్నారు. రేపటి నుండి సంబంధిత టీమ్ లు గ్రామాలకు వెళ్లి ప్రజల నుండి పిటిషన్ లను తీసుకొని, వెరిఫై చేసి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటారన్నారు... ఒకవేళ పాస్ పుస్తకం కొరకైతే ఎటువంటి చార్జీలు తీసుకోకుండా అక్కడే అప్లికేషన్ భర్తీ చేయించి ఆన్లైన్ లో నమోదు చేయించే విధంగా చర్యలు తీసుకుంటారన్నారు... రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులలో మీ సేవ చార్జీలు లేకుండా ఉచితంగా సేవలు అందించే విధంగా సౌకర్యం కల్పించారని, ప్రజలందరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. మెగాపేరెంట్స్, టీచర్స్ సమావేశానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాన్ని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పాఠశాలలో విద్యార్థి ప్రగతి తెలుసుకోవడానికి, అలాగే పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, నాణ్యమైన విద్య అందించడానికి మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు ఒక్కొక్క పాఠశాలకు వెళ్లి హాజరవుతారన్నారు...ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు పూర్వపు విద్యార్థులు కూడా పాల్గొనాలని ఆహ్వానాలు పంపించామని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా ప్రతి ప్రభుత్వ పాఠశాలకు మౌలిక సదుపాయాలు ఏ విధంగా ఉన్నాయి, విద్య ఏ విధమైన నాణ్యతగా ఉందనే విషయాల పై స్టార్ రేటింగ్ లు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని కలెక్టర్ తెలిపారు. ప్రెస్ కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, డిఈఓ శామ్యూల్ పాల్, పాల్గొన్నారు.

## సోలార్ బారికేడ్స్ ను ప్రారంభించిన ఎస్పీ బిందుమాధవ్

కర్నూలు లో ట్రాఫిక్ నియంత్రణకు.. ప్రత్యేక చర్యలు



**కర్నూలు, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** కర్నూలు లో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కర్నూలు జిల్లా ఎస్పీ బిందుమాధవ్ తెలిపారు. ఈ సంధర్బంగా గురువారం కర్నూలు కొత్తపేట దగ్గర ఉన్న ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ఆవరణంలో కర్నూలు పట్టణ వ్యాపార సంస్థల సహాకారంతో 5 సోలార్ సిస్టం డిజిటల్ బ్యారికేడ్లను, 10 ఐరన్ బ్యారికేడ్లను , 50 నో పార్కింగ్ బోర్డులను, 2 ఆంప్లి ఫైర్ లను కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్ ప్రారంభించారు. ఈ సందర్బంగా కర్నూలు జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... కర్నూలు పట్టణ వ్యాపార సంస్థల సహాకారంతో , పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు 5 సోలార్ సిస్టం డిజిటల్ బ్యారికేడ్లను ఏర్పాటు చేశామన్నారు. రద్దీ ప్రాంతాలలో ట్రాఫిక్ ను క్రమబద్దీకరించేందుకు , ఓపెన్ డ్రింకింగ్ జరిగే ప్రాంతాలలో అసాంఘిక కార్యకలపాలను నివారించేందుకు డ్రోన్ కెమెరా లను కూడా వినియోగిస్తున్నామన్నారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ఎక్కడైనా అనుమానాస్పద కార్యకలాపాలు, సమస్యలుంటే డయల్ 112 కు గాని, డయల్ 100 కు గాని పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు డిఎస్పీ జె.బాబు ప్రసాద్, కర్నూలు ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ , కర్నూలు పట్టణ సిఐలు ప్రసాద్, అబ్దుల్ గౌస్, ట్రాఫిక్ ఆర్ ఎస్సై హుస్సేన్ పాల్గొన్నారు.

## శ్రీశైలం నూతన ఈఓగా.. శ్రీనివాసరావు బాధ్యతలు

**శ్రీశైలంప్రాజెక్టు,డిసెంబర్05, ప్రభాతవార్త**

శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంకు నూతన కార్యనిర్వహాణాదికారిగా యం.శ్రీనివాసరావు గురువారంనాడు పరిపాలన భవనంలో బాద్యతలను స్వీకరించారు.ముందుగా వారు శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని పూజలు నిర్వహించుకున్నారు. తదుపరి దేవస్థానం అర్చకస్వాములు, వేదపండింతులు వేదమంత్రాలు పఠించి అశీర్వచనం వల్లించారు.తదుపరి వారు భాధ్యతలను స్వీకరించారు. అనంతరం కార్యనిర్వహాణాదికారి యం.శ్రీనివాసరావు విలేఖర్లతో మాట్లడుతూ 2011 వ సంవత్సరం నుండి తహాశీల్దార్ నుంచి ప్రమోషన్‌తో కావడం జరిగిందని తెలిపారు.మొట్టమొదటిగా విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్‌లో డ్యూప్యూటి కమీషనర్ రెవిన్యూగా,ఎస్టేట్ అధికారిగా, విధ్యాశాఖని, స్పోర్ట్స్, అదే విధంగా ఉధ్యనవనం, ఆరు శాఖలను మొట్టమొదటి ఉద్యోగ భాధ్యలను నిర్వర్తించడం జరిగిందని చెప్పారు.తదుపరి పల్నాడు ప్రాంతంగా చెప్పేటువంటి నరసరావుపేట ఆర్.డి.ఓ.గా మూడు సంవత్సరాలుగా,ప్రకాశం జిల్లా గృహ నిర్మాణాశాఖ ప్రాజెక్టు డైరక్టర్‌గా,ఎన్నికలకు ముందు 2019న రెవిన్యూ డివిజనల్ అధికారిగా తెనాలిలో పనిచేయడం జరిగిందని చెప్పారు.అక్కడ నుండి ప్రాజెక్టు డైరక్టర్ డి.ఆర్.డి.ఏ కృష్ణ నందిగామ రిటర్నింగ్ అధికారిగా,ప్రాజెక్టు డైరక్టర్ డి.ఆర్.డి.ఏ.గా,



కరోనాలో జిల్లా స్థాయి నోడల్ అధికారిగా మరియు స్వయం సహాయ సంఘాల అభ్యున్నతికి నా వంతు అధికారిగా,నెల్లూరు వెంకటగిరిలో జిల్లా పరిషత్ కార్యనిర్వహాణాదికారిగా,నూతన జిల్లాల ఏర్పాటులో భాగంగా తిరుపతి క్రొత్త జిల్లాకు మొట్టమొదటి డి.ఆర్.ఓ గా,తదుపరి వైద్యఅరోగ్యశాఖలో రాష్ట్రస్థాయి రిక్రిట్‌మొంటు బోర్డు మొంబర్ సేక్రటరిగా పనిచేయడం జరిగిందని వివరించారు.శ్రీశైలదేవస్థానంకు కార్యనిర్వహాణాదికారిగా నాకు అవకాశం లబించడం ఇది పూర్వజన్మశుక్రుతంగా బావించడం జరుగుతుందని వ్యాక్యనించారు.కార్యనిర్వహాణాదికారిగా రావడం కొంత మందికి మాత్రమే అవకాశం దక్కుతుందని ఇది ఒక అరుదైన అవకాశంగా బావించడం జరుగుతుందని అన్నారు.ఈ అవకాశం ఇచ్చిన ఏపి ముఖ్యమంత్రి నారాచంద్రబాబుకి, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కి, దేవదాయశాఖమంత్రి అనం నారాయణారెడ్డికి, యువనాయకులు మంత్రి నారాలోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదములు తెలియపరచడం జరుగుతుందని చెప్పారు.ముఖ్యమంత్రి శ్రీశైలక్షేత్రంను దేశవిదేశాల భక్తులు ఇంకా ఎక్కువగా అకర్షించే విధంగా,టెంపుల్ టూరిజంగా అబివృద్ధి పరిచే విధంగా వారు సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ దేవాలయం అబివృద్ధి టెంపుల్ సిటిగా ఏర్పాటు చేసే విధంగా వారు అలోచన చేయడం జరుగుతుందని పేర్కన్నారు.అదే విధంగా నంద్యాల జిల్లా ఏంపి బైరెడ్డి శబరి,శ్రీశైలం నియెజకవర్గం ఏమ్మెల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డి అలోచనలతో సమన్వయం చేసుకుంటూ పోవడం జరుగుతుందని అన్నారు.అదే విధంగా దేవస్థానంలో పనిచేసే సిబ్బందిని కూడా సమన్వయం చేసుకుంటూ ఈక్షేత్రం యొక్క మహిమ,అదే విదంగా శ్రీస్వామిఅమ్మవార్లకు జరిగే రోజువారి కార్యక్రమాల నిర్వహాణా భక్తుల పట్ల గౌరవప్రధంగా వ్యవహారించే విధంగా పాలన కొనసాగించడం జరుగుతుందని తెలిపారు.ముఖ్యమంత్రి వర్యులు నాకు ఏదైతే భాధ్యతను అప్పగించారో నా విధి నిర్వహాణలో నాకు ఉన్న అనుభవాన్ని అన్నింటిని కూడా సమన్వయం చేసుకుంటూ ముందుకుపోవడం జరుగుతుందని చెప్పారు.

## కృష్ణానదిలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**కొత్తపల్లి, డిసెంబర్ 5, ప్రభాతవార్తః**



కొత్తపల్లి మండల పరిధిలోని ఎర్రమఠం సమీపంలోని నల్లమల అడవి ప్రాంతంలో వీరభద్ర దుర్గం గరికలదిన్నె సమీపంలో కృష్ణానది ఒడ్డున మగశవం లభ్యమైన సంఘటన గురువారం వెలుగుచూసింది. కొత్తపల్లి ఎస్ఐ కేశవ తెలిపిన వివరాల ప్రకారం 50 నుంచి 60 సంవత్సరాల మధ్య వయసు గల ఒక వ్యక్తి మృతదేహం వున్నట్లు అటవీ అధికారులు గుర్తించి పోలీస్‌వారికి రెవిన్యూ అధికారులకు సమాచారం ఇచ్చారు. వెంటనే వారు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు క్రీమ్ కలర్ చొక్కా, బూడిద రంగు నిక్కర్ ధరించి చేతికి పూసల బ్యాండ్, నలుపురంగ దారం ధరించి ఉందని ఈ అనవాలు గల వ్యక్తి ఏవరికైనా తెలిసివుంటే కొత్తపల్లి పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ తెలిపారు. చాల రోజుల క్రితం కృష్ణానదిలో పడి ఉండడంతో మృతదేహం కుళ్లి పురు గులుపట్టి కాళ్లు చేతులు వేలాడడంతో శవాని కదలించలేని పరిసితుల్లో ఉండడంతో నంద్యాల నుండిప్రత్యేక వైద్యులు పిలిచి అక్కడే పోస్టుమార్టం నిర్వహించి భూస్థాపితం చేసినట్లు రెవిన్యూ అధికారులు తెలిపారు.

## మద్యంషాప్ వ్యాపారాల్లో.. పరేషాన్..!

**(మొదటి పేజీ తరువాయి ) :** చెల్లించాల్సి ఉంటుంది. ప్రైవేట్ మద్యం షాప్‌లు కావడంతో షాప్ అద్దె, పోలీస్, ఎక్సైజ్ అధికారులకు మామూళ్లు మరియు చోటమోట నాయకులకు మద్యం దుకాణ నిర్వాహణ ఖర్చులు, మద్యం షాప్‌లో విధులు నిర్వహించే సిబ్బంది జీతభత్యాలు తదితర ఖర్చులు లక్షల్లో అవుతుంది. అంటే మద్యం షాప్ యజమానికి రెండు నెలలకు ఈ లెక్క ప్రకారం రూ.4.70లక్షలు మిగులుతోంది. మరో వైపు ప్రభుత్వానికి చెల్లించే లైసెన్స్ ఫీజు, షాప్ నిర్వహణకు పెట్టిన పెట్టుబడి రూ.25లక్షల వరకు అవుతుంది. ఈ రూ.25లక్షలకు నెలకు రూ.2ల లెక్క వడ్డీ చెల్లించిన రూ.50వేలు వరకు అవుతుంది. అంటే మద్యంషాప్ యజమానికి రెండు నెలలకు ఖర్చులు మినహాయించి రూ.3లక్షలు వరకు మిగిలే అవకాశం ఉంది. ఒక మద్యం షాప్‌లో ఒకరే యజమాని అయితే అతనికి లాభమే. అయితే ఒక్కొక్క మద్యంషాప్‌కు ఆలూరులో ఐదు నుండి ఎనిమిది మంది దాకా భాగస్వాములు ఉండడంతో వారి లాభాలు లెక్క వేసుకుంటే రెండు నెలలకు కలిపి రూ.30వేల నుండి రూ.40వేలు మాత్రం లభించే అవకాశం కనిపిస్తుంది. ఇదంతా ఒక రోజు రూ.4లక్షల నుండి రూ.5లక్షల వరకు వ్యాపారం జరిగే షాప్ అయితేనే. దీని కంటే తక్కువ వ్యాపారం జరిగితే మద్యం షాప్ యజమాని నష్టాల ఊబిలో ఇరుక్కున అప్పులపాలు కావాల్సి వస్తుందని వైన్‌షాప్ నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే దీనికి తోడు కర్ణాటక బార్డర్ కావడంతో ఎంత కంట్రోల్ చేద్దామనుకున్న కూడా కర్ణాటక మద్యం ఆలూరు పట్టణంలో విచ్చలవిడిగా దొరకుతుండడంతో ఏమి చేయాలో అర్థంకాక మద్యంషాపల యజమానులు తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు కర్ణాటక మద్యం విక్రయిస్తున్న వారి పై దాడులు చేసి మా వ్యాపారానికి సహకరించాలని వైన్ షాప్ నిర్వాహకులు వేడుకుంటున్నారు. లేకపోతే కనీసం మా పెట్టుబడి కూడా రాలేని పరిస్థితి ఉందని ఇలానే రెండు నుండి నాలుగు నెలలు నడిపితే అప్పుల ఊబిలో కూరుకుపోతామని వైన్‌షాప్ నిరా వ్యాహకులు తెలుపుతున్నారు. మరి ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు కర్ణాటక మద్యాన్ని నియంత్రిస్తారో లేదో వేచి చూడాలి.

## వెల్దుర్తిలో ఘనంగా ప్రపంచ నేల దినోత్సవం

**– రైతులకు భూసార పరీక్ష ఫలితాల పత్రాల పంపిణీ..**



**వెల్దుర్తి, డిసెంబర్5, ప్రభాతవార్త :** వెల్దుర్తి రైతుసేవాకేంద్రంలో గురువారం మండల వ్యవసాయాధికారి (ఏఓ)అక్బర్‌బాష అధ్యక్షతన ప్రపంచ నేల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్బంగా నిర్వహించిన కార్యక్రమానికి పత్తికొండ ఏడిఏ ఏ.మోహన్‌విజయ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఏడిఏ, ఏఓలు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచ నేల దినోత్సవం ప్రాముఖ్యతను, భూసార పరిరక్షణ, నేలను సంరక్షించుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. రైతులు తప్పనిసరిగా సాగుచేస్తున్న పంట పొలల్లో భూసారపరీక్షలు చేయించుకోవాలన్నారు. భూసారపరీక్షల ఫలితాల అనుసారంగా వ్యవసాయాధికారుల సూచనలు, సలహాల మేరకు ఎరువులు, పురుగుల మందులను వాడి ఖర్చును తగ్గించి అధిక దిగుబడులు సాధించుకోవాలని కోరారు. వ్యవసాయ పథకాలు పంటల భీమా, పంటనమోదుకై రైతులు ఆయా గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాలకు వచ్చిన సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ ఏ.మోహన్‌విజయ్‌కుమార్‌తో ఏఓ అక్బర్‌బాష, ఏఇఓలు విలసిత, అజయ్, సిబ్బంది ప్రమీలారెడ్డి, ఖాజాబందేనవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రోగలుకు పాలు బ్రెడ్లు పంపిణీ

**– మెరుగైన వైద్యసేవలకు తనవంతు సహకారం అందిస్తా**
**–మండల తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్‌గౌడ్..**



**వెల్దుర్తి, డిసెంబర్5, ప్రభాతవార్త :** వెల్దుర్తి సిహెచ్‌సిలో గురువారం మండల తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వెల్దుర్తి సిహెచ్‌సిలో విధులు నిర్వహిస్తున్న ఎండి(జనరల్ మెడిసిన్) వైద్యులు డాక్టర్.ఏ.సోమశంకరవర ప్రసాద్‌తో కలిసి సుధాకర్‌గౌడ్ రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ముందుగా సుధాకర్‌గౌడ్ పుట్టినరోజు సందర్బంగా ఆయన అనుయాయులు, యువత తెదేపా కార్యాలయంలో కేక్‌ను ఆయన చేతుల మీదుగా కట్‌చేసి తినిపించారు. పట్టణంలోని శివాలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేసి మాలాధారణ భక్తులకు పండ్లు అందించారు. సిహెచ్‌సిలో సేవా కార్యక్రమాల అనంతరం సుధాకర్‌గౌడ్, వైద్యులు ఏ.సోమశంకర్‌వరప్రసాద్‌తో కలిసి మాట్లాడుతూ రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని కోరారు. రోగుల వైద్యసేవలకై తనవంతుగా సహకారం అందిస్తానన్నారు. సిహెచ్‌సిలో సమస్యలు ఏమైనా ఉంటే పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామన్నారు.

## నేటి నుండి మండలంలో రెవెన్యూ సదస్సులు

**బనగానపల్లె, డిసెంబర్5, ప్రభాతవార్త:**



బనగానపల్లె మండలంలోని అన్ని గ్రామాల్లో ఈనెల 6వ తేది నుంచి 8వ తేది వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ నారాయణరెడ్డి గురువారం తెలిపారు. ఈ సందర్బంగా తహసీల్దార్ నారాయణరెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదేశాల మేరకు బనగానపల్లె మండలంలోని ప్రజలందరూ వారికి సంబంధించిన భూ సమస్యలను రెవెన్యూ సదస్సుల్లో అర్జీ రూపంలో సమర్పించాలని ఆయన తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన సమస్యలను 45 రోజుల్లో పరిష్కరించడం జరుగుతుందన్నారు. కావునా ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## స్త్రీ శిశు సంక్షేమశాఖ కమీషనర్‌కు అభినందనలు

**-ఏపి అంగన్‌వాడీ వర్కర్స్**




**వెల్దుర్తి, డిసెంబర్5, ప్రభాతవార్త :** స్త్రీ శిశు సంక్షేమశాఖ కమీషనర్‌కు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామని ఏపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటియుసి అనుబంధం రాష్ట్ర ప్రధానకార్యదర్శి జె.లలిత అన్నారు. ఈ సందర్బంగా ఆమె రాష్ట్ర నాయకులతో కలిసి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు, మినీ టీచర్లు, అంగన్‌వాడీ కేంద్రాల సమస్యలపై ఈనెల4న కమీషనర్, జాయింట్ డైరెక్టర్, కమీషనర్ సిబ్బంది, 3 సంఘాల రాష్ట్ర ప్రతినిధులతో కలిసి చర్చించామన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేలా చర్చించామన్నారు. ఇందుకు కమీషనర్ తమకు స్పష్టమైన హామీ ఇచ్చారన్నారు. జిల్లాస్థాయి సమావేశాలు ఏర్పాటుకై ఉత్తర్వులు జారీ చేస్తామన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి జె.లలిత, నాయకులు కె.ప్రేమ, ఎస్.మంజుల, కె.చౌడేశవరి, ఈ.సరళ, నాగేశ్వరి, విజయ, మల్లీశ్వరి, వాణి, అరుణ, సిఐటియు సుబ్బరావమ్మ, బేబీరాణి, సుప్రజల, షేబా, లక్ష్మీదేవమ్మ, ఐఎఫ్టియు వి.ఆర్. జ్యోతి, భారతి, వెంకటరత్న శోభ, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల7న తల్లితండ్రుల సమావేశం

**వెల్దుర్తి, డిసెంబర్5, ప్రభాతవార్త :** ఈనెల7న మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో తల్లితండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ద్వార ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్బంగా వెల్దుర్తి బాలుర ఉన్నతపాఠశాల హెచ్‌ఎం రామనాయక్, ఉపాధ్యాయులు బ్రహ్మయ్య మాట్లాడుతూ మీ పిల్లల భవిష్యత్ కోసం, మీ సహకారం అవసరమన్నారు. బడివైపు ఒక అడుగు వేయాలని మీ పిల్లల భవిష్యత్తుకై మీరు, ఉపాధ్యాయులంతా కలిసి చర్చించి వారి విద్యా వికాసం, వారి అభివృద్ధికి పాటుపడదామన్నారు. తప్పనిసరిగా విద్యార్థినీ, విద్యార్థుల తల్లితండ్రులు ఈ సమావేశానికి రావాలని కోరారు.

## ప్రపంచ మృత్తిక దినోత్సవ ప్రాముఖ్యత పై అవగాహన




**బనగానపల్లె, డిసెంబర్5, ప్రభాతవార్త:**
బనగానపల్లె పట్టణ శివార్లలో ఉన్న యాగంటిపల్లె కృషివిజ్ఞాన కేంద్రం నందు ప్రపంచ మృత్తిక దినోత్సవాన్ని కేవీకే సీనియర్ సైంటిస్ట్ మరియు హెడ్ ధనలక్ష్మి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నేలల సంరక్షణకై, పరీక్ష, పర్యవేక్షణ, పరిరక్షణ అనే ఇతివృత్తంతో నిర్వహించారు. ఈ సందర్బంగా ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుతం 30శాతం ప్రపంచంలోని నేలలు సారవంతం కోల్పోయానని రసాయన వ్యవసాయానికి స్వస్తి చెప్పి పరిమితి మేర ఎరువులు వాడాలని ఆమె సూచించారు. రైతులు పంట వ్యర్థాలను కాల్చకుండా నేలలో కలియదున్ని నేల సారవంతాన్ని పెంచుకోవాలని ఆమె సూచించారు. అనంతరం శాస్త్రవేత్తలు 2-3సెం.మీ. నేల తయారవ్వడానికి వెయ్యి సంవత్సరాలు పడుతుందని కావునా నేల విలువ తెలుసుకుని భావితరాలకు ఆరోగ్యవంతమైన నేల అందించాలని ఆమె సూచించారు. ఆరోగ్యవంతమైన నేల ఆరోగ్యవంతమైన పంటలకు కారణమై ఆరోగ్యమైన దేశాన్ని నిర్మించగలమని తెలిపారు. ప్రపంచ మృత్తిక దినోత్సవ ప్రాముఖ్యత మరియు అవసరాన్ని తెలియజేశారు. అనంతరం మట్టి పరీక్షల ప్రాముఖ్యతను తెలిపి ప్రతి రైతు మూడు సంవత్సరాల ఒకసారి మట్టి పరీక్ష చేయించుకుని వాటి ఆధారంగా ఎరువులను వాడాలని సూచించి నేల ఆరోగ్యపత్రాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు రమణయ్య, సుధాకర్, బాలరాజు, కృష్ణమూర్తి, ఆదినారాయణ, రవిగౌడ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మెగా పేరంట్స్ టీచర్స్ సమావేశాన్ని జయప్రదం చేయండి

**కోసిగి, డిసెంబరు 5, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుపుతున్న మెగా పేరంట్స్ టీచర్స్ సమావేశాన్ని జయప్రదం చేయాలని కోసిగి విద్యాధికారిణి-2శోభారాణి తెలిపారు.. ఈ నెల 7వ తేది శనివారం జరిగే మెగా పేరంట్స్ టీచర్స్ సమావేశాలకు విద్యార్థులను సంసిద్దులు చేయాలని, విద్యార్థుల తల్లిదండ్రులకు వ్యక్తిగతంగా ఆహ్వానాలు పంపాలని తెలిపారు.. పండుగ వాతావరణంలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌జరపాలన్నారు..పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు, విద్యార్థులు భుజిస్తున్న పోషకాహారం గురించి విద్యార్థుల వ్యక్తిగతపరిశుభ్రత, ఆరోగ్యం కోసం ఐరన్ మాత్రలు, రక్త పరీక్షల నిర్వహణ గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు..విద్యార్థుల ప్రగతి రోజువారి హాజరు ఎస్ఎ-1, ఎస్ఎ-2 పరీక్షలలో పొందిన మార్కులు అన్ని వివరాలను హోలీస్టిక్ ప్రోగ్రెస్ రిపోర్టు ద్వారా తెలియజేయాలన్నారు..సమావేశాన్ని అత్యంత ఆనందభరితంగా జరుపుకోవాలని సూచించారు..

## పాఠశాలల అభివృద్ధికి అందిరి సహకారం అవసరం

**-7న పేరెట్స్ మీటింగ్‌కు ఎమ్మెల్యే, డీఈవో గోనెగండ్లకు రాక**



**గోనెగండ్ల డిసెంబరు 5 ప్రభాతవార్త :** గ్రామాలలోని పాఠశాలల అభివృద్ధి కి పిల్లల తల్లిదండ్రులతో పాటు ప్రజల సహకారం ఎంతో అవసరం అని ఎంఈవో నీలకంఠప్ప అన్నారు. గురువారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఎంఆర్‌సీ భవనం నందు పలు గ్రామాలలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఏపీ విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈనెల 7తేదిన మెగా పేరెట్స్ మీటింగ్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంకు అన్ని పాఠశాలలోని విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధుల, పూర్వపువిద్యార్థులు తప్పని సరిగా సమావేశంకు హాజరుకావాలని కోరారు. 7వ తేదిన గోనెగండ్ల మోడల్ స్కూల్ పాఠశాలలో జరిగే పేరెట్స్ మీటింగ్‌కు ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డా.బీవీ జయనాగేశ్వరరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి శ్యాముల్‌పాల్ తో పాటు పులవురు ప్రజాప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. విద్యలో తల్లిదండ్రుల పాత్రను చర్చించనున్నట్లు తెలిపారు. అందుకు సంబందించి మండలంలోని పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మృతి చెందిన ఉపాధ్యాయుని కుటుంబానికి న్యాయం చేయాలి

**ఎమ్మిగనూరు డిసెంబరు 5 ప్రభాతవార్త :** పాఠశాలలో విద్యార్థుల దాడిలో మృతి చెందిన ఉపాధ్యాయుడి కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని పీఆర్‌టీయు నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయ గురువారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పీఆర్‌టీయు నాయకులు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా రాయచోటీలోని కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత ఉర్దూపాఠశాల సహాయకులుగా పనిచేసే ఏజాస్ అహమ్మద్‌ను అదే పాఠశాలకు చెందిన విద్యార్థులు దాడి చేసి హత్య చేశారన్న సంఘటన దురదృష్టకరం అన్నారు. ఈలాంటి సంఘటనలు ఇప్పటి ఏపీలో ఎక్కడ జరగలేదని ఆయన తెలిపారు. హత్య సంఘటనను పూర్తి స్థాయిలో విచారణ చేసి భాధ్యులను శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయు నాయకులు మల్లికార్జున, రాజు, శంకరప్ప, నబి, నాగేంద్రకుమార్, భూషణం, జనార్ధన్, లక్ష్మన్న, వెంకన్న, లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కలను నియంత్రించడి



**బనగానపల్లె, డిసెంబర్5, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలో దొరకోటలోని డాల్ఫిన్ స్కూల్‌కు సమీపంలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని వాటిని నియంత్రించాలని డాల్ఫిన్ స్కూల్ విద్యార్థులు పంచాయతీ ఈవో సతీష్ కుమార్‌రెడ్డికి గురువారం వినతిపత్రం అందజేశారు. విద్యార్థులు స్కూల్‌కు వెళ్లి రావాలంటే వీధి కుక్కలు దాడి చేస్తాయోమోనని భయం భయంగా స్కూల్‌కు వెలుతున్నట్లు విద్యార్థులు తెలిపారు. ఆ ప్రాంతంలో సంచరిస్తున్న వీధి కుక్కలను వేరే చోటుకు తరలించాలని విద్యార్థులు ఈ సందర్భంగా ఈవోను కోరారు.

## దుర్గా భోగేశ్వరం హుండీ లెక్కింపు

**- హుండీ ద్వారా రూ.1,84,371 ఆదాయం**

**గడివేముల, డిశంబర్05, ప్రభాతవార్త;**



మండలంలోని గడిగరేవుల గ్రామ సమీపంలో గల శ్రీ దుర్గా భోగేశ్వర దేవస్థానం హుండీ లెక్కింపును గురువారంనాడు పర్యవేణాధికారి హరిచంద్రరెడ్డి, ఈఓఎల్ రామానుజన్, అర్చకులు శ్యాంసుందర్‌శర్మ గిరిధర్‌శర్మల ఆధ్వర్యంలో హుండీ లెక్కించారు. ఈ యేదాది 11-03-2024 నుంచి 5-12-2024 వరకు 9 నెలలకుగానూ రూ.1,84,371 ఆదాయం వచ్చిందని ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓ ఎల్.రామానున్, అర్చకులు శ్యాంసుందర్‌శర్మ, సిబ్బంది రమణ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుని మృతికి కారుకులైన వారిపై చర్యలు తీసుకోవాలి

**చాగలమర్రి, డిసెంబర్ 5, ప్రభాతవార్త:** అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో ఉర్దూ పాఠశాలలో ఉపాధ్యాయుడు ఏజేస్ అహమ్మద్ మృతికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్యాప్టో సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు ఏజేస్ అహమ్మద్ మృతికి సంతాపం తెలిపి ఎంఈఓలు అనురాధ, న్యాయంతుల్లాకు మెమోరాండం అందించారు. ఈసందర్బంగా ఎస్టీయు మండల అధ్యక్షులు మస్తాన్‌బాష, ప్రధాన కార్యదర్శి సుబ్బారావు మాట్లాడుతూ ఉపాధ్యాయుడు, విద్యార్థులు వాదులాడుకుంటుండగా విడిపించబోయిన ఉపాధ్యాయునిపై దాడిచేయడంతో మరణించారని దాడిచేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధ్యాయునిపై దాడిచేయడం పట్ల వారు తీవ్ర దిగ్భాంతి వ్యక్తం చేశారు. పాఠశాలల్లో చదువు చెప్పాలంటేనే భయం వేస్తుందని తల్లిదండ్రులు, పిల్లల పట్ల జాగ్రతలు వహించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్యాప్టో నాయకులు ఎస్టీయు సంఘం ఆర్థిక కార్యదర్శి మహబూబ్ వుసేన్, ప్యాప్టో నాయకులు నారాయణరెడ్డి, ప్రసాద్, నరసింహులు, మోహన్‌రాజు, సుజీవ్, సుబ్బారెడ్డి, పుట్టాలయ్య, మన్సూర్, శ్రీనివాసులు, శంకర్, జైనులాద్దిన్, కెజిబివి ఎస్ఓ సునీత మహిళా ఉపాధ్యాయులు లలిత కుమారి, వసుంధర తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచాలి

**కర్నూలు మున్సిపల్, డిసెంబర్ 5, ప్రభాతవార్త:**



మున్సిపాలిటిలో పనిచేసే నాన్ పబ్లిక్ హెల్త్ కార్మికుల వేతనాలు పెంచాలని ఏపీ మున్సిపల్ ఇంజనీరి ంగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం నగర పాలక కార్యాలయంలో మేయర్ బి వై రామయ్య, ఎపీఎం ఈడబ్ల్యుయు నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. కార్మికులకు రూ.21 వేలు, డ్రైవర్లకు 24,500లకు వేతనాల పెంపుతోపాటు ఇతర పది డిమాండ్లను నేరవేర్చాలని నాయకులు కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 9 నుండి సమ్మెబాట పడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు ఎం మనోహర్, నగర అధ్యక్షులు జి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు వయోపరిమితిని పెంచాలి

**- అందనం దేవరాజు**

**బనగానపల్లె, డిసెంబర్5, ప్రభాతవార్త:**




దివ్యాంగులకు ప్రభుత్వ ఉద్యోగాలతోపాటు పథకాల్లో కూడా వయోపరిమితిని పెంచాలని నంద్యాల జిల్లా దివ్యాంగ జేఏసీ అధ్యక్షులు అందనం దేవరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నారాయణరెడ్డికి అందనం దేవరాజు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా అందనం దేవరాజు మాట్లాడుతూ దివ్యాంగులకు ఉద్యోగాల్లో 50 సంవత్సరాల వయస్సు వరకు సడలింపు ఇచ్చారని అలాగే పథకాల విషయంలో కూడా వయోపరిమితిని పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం త్రీ వీలర్ స్కూటీ విషయంలో 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల లోపు వారికే స్కూటీలు అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో మిగతా దివ్యాంగులు నిరాశ నిస్పులకు లోనవుతున్నారని ఆయన తెలియజేశారు. త్రీ వీలర్ స్కూటీలు అర్హులైన ప్రతిఒక్క దివ్యాంగుడికి అందజేయాలని ఆయన కోరారు. అదే విధంగా వికలాంగులను ఏడీని మరియు కలెక్టర్‌ను వినతిపత్రాలు సమర్పిస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు మద్దిలేటి, సుబ్బరాయుడు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని కుటుంబానికి టిడిపి నాయకులు ఆర్థిక సహాయం

**నందికొట్కూరు, డిసెంబర్ 5, ప్రభాతవార్త:**
పట్టణంలోని ఉర్దు పాఠశాలలో ప్రహరి గోడ కూలి చిన్నారి అస్తామోయిన్ మృతి చెందడంతో నంద్యాల పార్లమెంట్ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ఆదేశాల మేరకు స్థానిక టిడిపి నాయకులు మోయిన్ కుటుంబాన్ని పరామర్శించి రూ.20 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముర్తుజావలి, షకీల్ అహ్మద్, ఇంతియాస్, కుమార్, ముత్తు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన రైల్వే యూనియన్‌ల ఎన్నికలు

**- 277కు గానూ 242 పోలింగ్**

**ఆదోనిలీగల్, డిశంబర్05, ప్రభాతవార్త;** సౌత్ సెంట్రల్ రైల్వేకు సంబంధించిన యూనియన్ల ఎన్నికలు గురువారంతో విజమయంతంగా ముగిశాయి. ఆదోని రైల్వేస్టేషన్‌కు సంబంధించి 277 ఓట్లు ఉండగా, 4వ తేదీన 141 ఓట్లు పోల్ కాగా, 5వ తేదీన 101 ఓట్లు పోలయ్యాయి. మొత్తానికి 277కు గానూ 242 ఓట్లు పోలింగ్ అయినట్లు పోలింగ్ అధికారి అమిత్‌కుమార్ తెలిపారు. ఈ నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఎస్ఐ జి.వెంకటేశ్వర్లు, జీఆర్‌పీ ఎస్ఐ కె.గోపాల్, టూటౌన్ ఎస్ఐ తిరుపాల్, రైల్వే ప్రొటెక్షనన ఫోర్స్ హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణతోపాటు 15 మంది కానిస్టేబుళ్లు బందోబస్తులో పాల్గొన్నారు. రెండు రోజులపాటు జరిగిన రైల్వే యూనియన్‌లకు గుర్తింపుకు సంబంధించిన ఎన్నికలు ఈనెల 12న సికింద్రాబాద్ ప్రధాన కార్యాలయంలో కౌంటింగ్ జరుగుతున్నట్లు పోలింగ్ అధికారులు వెల్లడించారు.

## నేటి నుండి రెవిన్యూ సదస్సులు

**చాగలమర్రి, డిసెంబర్ 5, ప్రభాతవార్త:** మండలంలోని నేటి నుండి వచ్చే ఏడాది జనవరి 7వ తేది వరకు గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ రవికుమార్ తెలిపారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రైతులు తమ భూ సమస్యలను ఈసదస్సుల ద్వారా పరిష్కరించుకోవచ్చున్నారు. ఈనెల 6న గొడిగెనూరు, 10 శెట్టివీడు, 11 చింతలచెరువు, 12 పెద్దబోధనం, 13 కొట్లూరు, 17 రాజోలి, 18న కలుగొట్లపల్లె, 19న నేలంపాడు, 20న రాంపల్లె, 21న మద్దూరు, 24న బ్రహ్మణపల్లె, 26 మల్లివేముల, 27 చిన్నబోధనం, 28న తోడెండ్లపల్లె, 31న ముత్యాలపాడు, జనవరి 2న చాగలమర్రి, 3న పెద్ద వంగలి, 4న డి వనిపెంట, జనవరి 7న చిన్నవంగలి గ్రామాల్లో ఈరెవిన్యూ సదస్సులు జరుగుతాయన్నారు. రైతులు భూ సమస్యలుంటే వినతిపత్రాలు అందించి తమ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు.

## ఉపాధ్యాయుడి మరణానికి కారకులైన విద్యార్థులను కఠినంగా శిక్షించాలి




**కర్నూలు విద్య, డిసెంబర్ 5, ప్రభాతవార్త:** అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ నందు భౌతిక శాస్త్ర పాఠశాల సహాయకులుగా పనిచేస్తున్న ఎస్ ఎజాస్ అహమ్మద్‌పై దాడిచేసి మరణానికి కారుకులైన విద్యార్థులను కఠినంగా శిక్షించి బాధిత కుటుంబానికి న్యాయంచేయాలని కర్నూలు జిల్లా ఫ్యాప్టో చైర్మన్, సెక్రెటరీ జనరల్ ఎస్ గోకారి, జి తమ్మప్పలు ప్రభుత్వాన్ని గురువారం డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టరు కార్యాలయం ముందు గాంధీ విగ్రహం వద్ద జిల్లా ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉపాధ్యాయుడిపై దాడిచేసి మృతికి కారుకులైన వారిని వెంటనే శిక్షించాలని నిరసన ప్రదర్శన కార్యక్రమం జరిగింది. అనంతరం ఆయన పవిత్ర ఆత్మకు శాంతిచేకూరాలని కోవ్వులతో ఘనంగా నివాళ్లు అర్పించి జిల్లా రెవిన్యూ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ గతంలో మాకు తెలిసి ఇలాంటి ఘటన ఏపీలో ఎక్కడా జరగలేదు. ఇప్పటికే అస్తవ్యస్తమైన విద్యా వ్యవస్థలో ఈవార్త పిడుగులా విస్తరించడంతో రాష్ట్రంలో ఉపాధ్యాయ లోకం ఉలికిపడి ఉక్కిరిబిక్కిరి అయిందని అధికారుల విక్షణారహిత్యంతో చేయని తప్పులకు కొందరు ఉపాధ్యాయులు శిక్షలు అనుభవిస్తుంటే ఉపాధ్యాయ లోకం క్షోభిస్తుందని అదే పాఠశాల విద్యార్థుల చేతిలో హతుడైన ఉపాధ్యాయుని ఘటనను రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ లోకం తీవ్రంగా ఖండిస్తు ఉపాధ్యాయ హత్యఘటనను పూర్తిస్థాయిలో విచారణచేసి అందులో ప్రత్యక్ష ప్రమేయం ఉన్న ప్రతిఒక్కరిని రాజకీయాలకతీతంగా బహిరంగంగా శిక్ష విధించి, ఇలాంటి ఘటనలు రాష్ట్రంలో ఎక్కడా పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా పేపర్‌కార్యవర్గ సభ్యులు మర్యానంద నారాయణ, సేవాలాల్ నాయక్, నవీన్ పాటిల్ సురేష్, ముర్తుజా వలి, నిసార్ హేమంత్ ప్రసాద్, శివనాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వం మీ జీవితాలకు భరోసా, శ్రీరామ రక్ష...

**వెలుగోడు, డిసెంబర్ 5, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ సభ్యత్వం మీ జీవితాలకు భరోసా, శ్రీరామరక్ష, గౌరవమని వెలుగోడు పట్టణ టిడిపి అధ్యక్షులు ఖలీల్ ఖాన్ అన్నారు. టిడిపి సభ్యత్వం కోసం ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రుసుం చెల్లించి తమపేర్లను నమోదు చేసుకుంటున్నారన్నారు. ఇందులో భాగంగా శ్రీశైలం నియోజవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు 108 బూత్‌లో గురువారం సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్బంగా ఖలీల్ ఖాన్ మాట్లాడుతూ పట్టణంలో నేటికి 3100 సభ్యత్వాలు పూర్తి అయ్యాయన్నారు. త్వరతో 100 శాతం పూర్తిచేస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ పాలనపై ప్రజల్లో పూర్తిస్తాయి నమ్మకం వచ్చినందులకే ప్రజలు స్వచ్చదంగా ముందుకు వచ్చి సభ్యత్వాలు తీసుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎల్లాల నాగేంద్ర, అసిఫ్ బాష, ముర్తుజా, టి బుడ్డన్న, బూత్ కన్వీనర్ మధు, పెద్దకుల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న అఘోరిపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

**ఆళ్లగడ్డ, డిసెంబర్ 5, ప్రభాతవార్త:** దేశంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తు మతాలపై విషం చిమ్ముతున్న హిజ్రా ఎల్లూరి శ్రీనివాస్ అలియాస్ అఘోరిపై ప్రభుత్వం తక్షణమేచర్యలు తీసుకోవాలని అఖిల పక్ష నాయకులు కోరారు. గురువారం ఆళ్లగడ్డ పట్టణంలోని మౌలి వీధిలో జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల బాష నివాసంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మాల మహానాడు నాయకులు, మానవ హక్కుల సంఘం నాయకులు, జయింట్ యాక్షన్ కమిటీ సంఘం నాయకులు, సంఘం సభ్యులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. అనంతరం జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల బాషా మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్న భారత దేశం సాంప్రదాయాలు, పరమత సహనం, సంస్కృతులు చూసి ఎన్నోదేశాలు నేడు మనదేశాన్ని అనుసరిస్తున్నాయన్నారు. అలాంటి ఐక్యమత్యాన్ని చిన్నాభిన్నం చేసేందుకు కొంతమంది విషాని ్న చిమ్ముతూ అన్నదమ్ముల వలే ఉంటున్న హిందూ ముస్లీం మధ్యచిచ్చుపెట్టడం సరికాదన్నారు. ఎల్లూరి శ్రీనివాస్ అలియాసన అహోరి అనే హిజ్రాను తక్షణమే పోలీసులు అరెస్టు చేసి చట్టపరంగా శిక్ష విధించాలని ఆయన మీడియాముఖ ంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు బరాకత్ బాబా, గౌస్ పీర్, మసీదుల్లా, షేర్‌షాషా వలి, రాష్ట్ర మాలమహానాడు నాయకులు పెన్నెం సుధాకర్, కమతం నాగేష్, మద్దూరు సాగర్, మానవహక్కుల సంఘం నాయకులు, ప్రముఖ న్యాయవాది హాజీ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రోడ్డెక్కిన రైతన్నలు

**- వరి పంటకు రూ. 3 వేలు మద్దతు ధర ఇవ్వాలి**



**బండిఆత్మకూరు, డిసెంబర్ 5, ప్రభాతవార్త:** తాము పండించిన పంటకు మద్దతు ధర కల్పించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని గురువారం రైతులు రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేశారు. మండలంలోని సంతజూటూరు నంద్యాల-ఆత్మకూరు ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. సంతజూటూరు, నారాయణపురం, పెద్దదేవులాపురం గ్రామాలకు చెందిన రైతులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రైతు సంఘం నాయకులు వెంకట కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి రాజశేఖర్ మాట్లాడుతూ రైతు పండించిన వరి పంటకు మద్దతు ధర క్వింటాకు రూ.3 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరిత్యాల వల్ల ఇప్పటికే దిగుబడి సరిగా రాకపోగా అకాలవర్షాలతో రైతులు కష్టాల్లో కూరుకుపోతున్నారన్నారు. దేశానికి అన్నం పెట్టె రైతు బాదల్లో కొట్టుమిట్టాడుతుంటే ప్రభుత్వం కనీస మద్దతు ధర ఏమో గానీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం పట్ల చాల బాధకరం అన్నారు. అనంతరం రైతు సంఘం నాయకులతో నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టరు విష్ణుచరణ్‌తో ఆత్మకూరు ఆర్డీఓ మాట్లాడారు. రెండుమూడురోజుల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని జేసి హామి ఇచ్చారని తెలిపారు. అనంతరం నిరసన కార్యక్రమం విరమించుకున్నారు. ప్రధాన రహదారిపై ట్రాఫిక్ జామ్ అవ్వడంతో బండిఆత్మకూరు ఎస్ఐ జగన్‌మోహన్ తన సిబ్బందితో ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

## ఉరుకుంద ఈరన్నస్వామి సన్నిధిలో సీఎం చంద్రబాబునాయుడు సన్నిహితుడు గురురాజా

**- ఆహ్వానం పలికిన టీడీపీ ఇన్‌చార్జి, నాయకులు**

**కౌతాళంరూరల్, డిశంబర్05, ప్రభాతవార్త;**



మంత్రాలయం రాఘవేంద్రస్వామి, ఉరుకుంద ఈరన్నస్వామి ఆలయాలను గురువారం సీఎం చంద్రబాబునాయుడు సన్నిహితుడు డా.గురురాజా దర్శించారు. ఈ మేరకు డా.గురురాజాకు జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య, ముత్తురెడ్డి, తెలుగు యువత నాయకులు రామకృష్ణరెడ్డి, సురేష్‌నాయుడు, పార్టీ నాయకులు ఘనంగా ఆహ్వానం పలికారు. స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో, వేద పండితులు, అర్చకులు మేళతాళాలతో సాదరంగా ఆహ్వానించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం కూటమి పార్టీల నాయకులు ముత్తురెడ్డిస్వామి, పన్నాగ వెంకటేశ్వర్లు, శ్రీకాంత్‌రెడ్డి, పట్టాభి, నాగేశ్వరరావు, అయ్యన్న, హాల్వి సిద్ధప్ప, టిప్పుసుల్తాన్, రామలింగన్న, జ్ఞానేష్, గిరి, మూకన్న, అయ్యప్ప, మల్లికార్జున, చంద్రన్న, లక్కే గోవిందు, కురుగోడు, మహాదేవ, గొట్టూరు నరసన్న, కార్యకర్తలు, తెలుగు యువత నాయకులు రాకేష్‌రెడ్డి, కాకమం రామాంజనేయులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నంద్యాలలో కళ కళం రేపుతున్న.. సెల్ఫీవీడియో

: బాడుగ చెల్లించక పోగా 10లక్షలు డిమాండు, హత్య చేస్తామని బెదిరింపు
: ప్రాణ భయంతో అదృశ్యమైన అర్యవైశ్య కుటుంబం
: పోలీసులు. తెలుగు దేశం చోట నాయకులను అశ్రయించినా ఫలితం శూన్యం
: ఆత్మహత్యనే శరణ్యం అంటు సెల్ఫీవీడియో కుటుంబం అదృశ్యం

**నంద్యాల, డిశంబరు 5, ప్రభాతవార్తప్రతినిధి**
నంద్యాల పట్టణంలో నోరు మెతక వారిని బెదిరింపు నానాటికి తారా స్థాయికి చేరుకుంది. జిల్లా కేంద్రం అయినప్పటి నుండి రౌడీజయం నానాటికి పెరుగుతునే ఉంది కాని ఏ మాత్రము తగ్గము లేదు. ఇక్కడ పోలీసులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా మీ పని మీదే మా పని మాదే అనే రీతిలో దైర్జన్యకారులు పెట్రేగి పోతున్నాపరు. కిరాయి హత్యలు, దొంగతానలు, దోపిడిలకు కేరాఫ్ అడ్రస్‌గా నంద్యాల పట్టణం మారిందనేది నగ్న సత్యము. వైసిపి హయాంలో సలాం కుటుంబముబలి కాగా తెలుగు దేశం హయంలో నేడు నాగరాజు కుటుంబము బెదిరింపులకు బలికావల్సి ందేనా. పూర్తి వివరాలలోకి వెళ్లితే యన్‌జిస్ కాలనీలో అర్యవైశ్యడు నాగరాజు తన కుటుంబ జీవనముయ కోసం తాము నిర్మించుకున్న దుఖాణాలను బాడుగకు ఇవ్వడము జరిగింది. అయితే అరు నెలలుగా దానికి సంబందించిన బాడుగ చెల్లించకుండా బెదిరింపులకు పాల్పడుతున్నారనే సమాచారము. ఇందులో బాగంగా నాగరాజు కుటుంబాన్ని కాపురము చేసే ఇంట్లోకి వెల్లకుండ అడ్డుకోవడము జరిగిందని సమాచారము. ఇటీవల నాగరాజు కుటుంబానికి చెందిన పోటోలు, వీడియోలు తీసి సోషియల్ మీడియాలో అసభ్యకరముగా పెట్టడము ప్రసారించించారు. ఈవిషయాలపై న్యాయం కోసం నాగరాజకు పోలీసుల చుట్టూ తిరిగి అలసి పోయినట్లు తెలుస్తోంది. దీనికి తోడు దుఖాణంలో అద్దెకు ఉన్న అరుణ్‌తప్పుడు పత్రాలతోకోర్టులో కేసు వేశారని



నాగరాజకు అరోపిస్తున్నారు. తాను దుఖాణాలను 2022లో నిర్మాణము చేపట్టి అరుణ్‌కు బాడుగకు ఇవ్వడము జరిగిందని అయితే 2018లో బాడుగకు ఇచ్చనట్లు తప్పుడు పత్రాలు సృష్టినట్లు అరోపిస్తున్నారు. ఈవిషయాన్ని నాగరాజు పోలీసులను అశ్రయించగా కోర్టులోమ ఉండటము వారు చేతుల ఎత్తి వేశారు. తన పిర్యాదును పోలీసులు పట్టించుకోలేదని నాగరాజకు అంటున్నారు. అయితే అర్యవైశ్యడు నాగరాజు కరుడుగట్టిన టిడిపి ద్వితీయి శ్రేని నాయకుడు గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రస్తుత మంత్రి యన్‌యండి ఫరూక్ విజయం కోసం కృషి చేవాడు. తనకు జరిగిన అన్యాయంపై టిడిపి ముఖ్యనేతలను అశ్రయించాడు కూడాదీనితో అతను పోలీసులకు సిఫార్సు చేశాడు కాని పోలీసులు అయన సిఫార్సును పక్కన పెట్టారు ఒకటికినాల్గు సార్లు పోలీసులకు టిడిపి నాయకుడు పోన్ చేసిన వారు ఖాతరు చెయ్యలదేని నాగరాజు అరోపించారు. న్యాయం కోసం టిడిపి కార్యాలయం పోలీసు కార్యాలయం మరికొంత మంది తెలుగు దేశం నాయకులను కలిసి తనకు జరిగిన అన్యాయంను వివరించి వేడుకున్నారు. అయితే టిడిపి ముఖ్యనాయకుడి పిర్యాదునుపోలీసులు బుట్ట డాఖలు చేవారని వాపోయారు. అదికార పార్టిలో ఉండి న్యాయం జరుగక పోవడముతో న్యాయం కోసం చివరి ప్రయత్నముగా మీడియాను అశ్రయించానని నాగరాజు అన్నారు. తన కుటుంబానికి ఏమైన జరిగితే దుఖానంలో అద్దెకు ఉన్న అరుణ్ కారణమని అంటునాన్నారు,. దుఖాణాల అద్దె చెల్లించక పోగా కాళీ చేయాలంటే రూ 10లక్షలు ఇవ్వాలని బెదిరించారని అరోపించారు. చేసేది లేక తనపతో పాటు కుటుంబము మొత్తం అత్మహత్య చేసుకోవడమే మేలని ఈ నిర్ణయానికి వచ్చామని నాగారాజు సెల్ఫీవీడియో వాపోయారు. ఈ సెల్ఫీ వీడియో చూడగను పోలీసులు నాగరాజు ఇంటి వద్దకు చేరుకున్నారు కాని అయన కుటంబము కనిపించడము లేదు. నాగరాజకు సెల్ఫీవీడియోకు ఎవరు స్పందించలేదు కాని నంద్యాల పార్లమెంటు సభ్యులుమాట్లాడి న్యాయం చేస్తానని మామీ ఇచ్చారు.

# తప్పుడు సమాచారం ఇచ్చిన కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

**మంత్రాలయం, డిసెంబర్ 5, ప్రభాతవార్త:** సమాచారహక్కు చట్టంద్వారా సమాచారం అడిగితే తప్పుడు సమాచారం ఇచ్చిన పంచాయతీ కార్యదర్శిపైప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆర్‌టిఐ ఫోరంఫర్ లీగల్‌సెల్ జిల్లా కన్వీనర్ విజయ్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామానికి సంబంధించి సమాచారం అడిగినట్లు తెలిపారు. సుమారు ఐదునెలల అనంతరం డిఎల్‌పిఓ నూర్జహాన్ ఆదేశాల మేరకు పూర్తి సమాచారం ఇవ్వాలని ఆదేశించినా పంచాయతీ కార్యదర్శి మహేష్ మాత్రం అభివృద్ధి పనుల తీర్మానం ఆమోదం కాపీలను అడిగితే అందులో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి సంతకాలు తప్ప వార్డుమెంబర్‌ల సంతకాలు లేకుండా తప్పులతడకగా సమాచార ం ఇచ్చినట్లు స్పష్టం చేశారు. వార్డు సభ్యుల సంతకాల ఉన్న కాపీలను అడిగితే ఆ సంతకాలు ఉన్నకాపీలు ఇవ్వద్దని గ్రామసర్పంచ్ చెప్పినట్లు తెలిపారన్నారు. దీన్నిబట్టి గ్రామంలో అవినీతి జరిగిందనేది జగమెరిగిన సత్యమన్నారు. కావున ఇప్పటికైనా ఉన్నతాధికారులు గ్రామకార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# నేటి నుంచి రెవెన్యూ సదస్సులు

– తహసీల్దార్ నజిమాభాను

**హోలహర్వి, డిశంబర్05, ప్రభాతవార్త;** మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ నజిమాభాను గురువారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సదస్సులో ప్రభుత్వ భూములు గుర్తింపు, పట్టాదారు పాసు పుస్తకాలు ఆన్‌లైనన కోసం దరఖాస్తులు, భూ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ సదస్సులు ఈనెల 26వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మి, ఆర్ఐ మహేష్ పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో వర్షం రోడ్లన్ని జలమయం



**వెలుగోడు, డిసెంబర్ 5, ప్రభాతవార్త:** కొత్తపల్లి మండలంలో గురువారం సాయంత్రం ఒక మోస్తారు వర్షం కురిసింది దీంతో గ్రామాల్లో రోడ్లన్ని జలమయం అయ్యాయి. కొత్తపల్లి మండల కేంద్రంలో బిసి కాలనీలో ప్రధాన రహదారిపై నీరుపారింది. మండల కేంద్రంలో గురువారం వారం సంత కావడంతో గ్రామస్థులకు రాకపోకల ఇబ్బందులు కలిగాయి. గువ్వలకుంట్ల, వీరాపురం, బావాపురం గ్రామాల్లో పూత దశలో ఉన్న వరి పంట నేలవాలి దెబ్బతినడంతో రైతులు అందోళన వ్యక్తం చేస్తున్నారు.

# భారీవర్షం పొంగి ప్రవహిస్తున్న డ్రైనేజిలు, రహదారులు



**చాగలమర్రి, డిసెంబర్ 5, ప్రభాతవార్త:** చాగలమర్రి మండల కేంద్రంలో గురువారం ఓ మోస్తరు వర్షం కురియడంతో డ్రైనేజి కాల్వలు పొంగి మురికినీరు రోడ్లపై ప్రవహించింది. అప్రమత్తమైన మేజర్ గ్రామ పంచాయితీ ఎగ్జిక్యూటివ్ అఫీసర్ స్పందించి పారిశుద్ధ్య కార్మికులతో రోడ్లపై ఉన్న చెత్తను తొలగించడంతో నీరు వెళ్లిపోయింది. ఈఅకాల వర్షంతో రైతుల ధాన్యం, వర్షాలకు తడిచి ముద్దయింది. గత వారం రోజులుగా ఆకాశం మేఘావృతమై మబ్బులతో ఉంది. దీంతో గొర్రెలు, మేకలు, పశువులకు వ్యాధులు వస్తాయని రైతులు భయాందోళనకు గురవుతున్నారు కొన్ని గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించి జ్వరాల భారీన పడుతున్నారు. సంబంధిత అధికారులు గ్రామాల్లో పర్యటించాలని ప్రజలు కోరుతున్నారు.

# బెల్టుషాపులపై దాడుల్లో ముగ్గురు అరెస్టు

– 71 మద్యం బాటిళ్ల స్వాధీనం...ఒక బైక్ సీజ్



**ఆళ్లగడ్డ, డిసెంబర్ 5, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ ఎక్సైజ్ అండ్ డి స్ట్రిక్ టాస్క్‌ఫోర్స్ నంద్యాల వారు సంయుక్తంగా గురువారం బెల్టుషాపులపై నిర్వహించిన దాడుల్లో ముగ్గురిని అరెస్టుచేసి ఒక బైక్‌ను సీజ్‌చేశామని ఆళ్లగడ్డ ఎక్సైజ్ సిఐ విజయ్‌కుమార్ తెలిపారు. రు ద్రవరం మండలం ఆలమూరు, గోస్పాడు మండల ఎం కృష్ణాపురం, ఆళ్లగడ్డ మండలం మిట్టపల్లె గ్రామాల్లో బెల్టుషాపులపై దాడులు నిర్వహించి ముగ్గురు వ్యక్తులను అరెస్టుచేసి వారి వద్ద నుండి సుమారు 71 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని ఒక బైక్‌ను సీజ్ చేశామని ఆయన తెలిపారు. ఈదాడుల్లో బిటిఎఫ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్‌దాస్, ఆళ్లగడ్డ ఎక్సైజ్ ఎస్ఐలు సరస్వతీ, శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్టాంటన్ సేవలు చిరస్మరణీయం



**కర్నూలు హాస్పిటల్, డిసెంబర్ 5, ప్రభాతవార్త:** కోల్స్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఆమెరికా బాప్టిస్ట్ మిషనరీ రెవ. డబ్ల్యుఏ స్టాంటన్ 157వ జయంతి వేడుకలను ఈసిఎం బాలికల ఉన్నత పాఠశాల యందు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కోల్స్ చర్చి ప్రసిడెంట్ ఏ డి ఏ లింకన్ డాక్టర్ రెడ్డిపోగు సుస్మిత, కోల్స్ చర్చి పాస్టర్ రెవ. జీవన్ పాల్గొని స్టాంటన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రతే ్యక ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్టాంటన్ మిషనరిగా 40 సంవత ్సరంలలో కర్నూలు నందు నివసించి అనేక విద్యాసంస్థలు, ప్రార్థన ఆలయాలు నిర్మించి విద్య, అధ్యాత్మిక అభివృద్ధికి విశేష సేవలు అందించారన్నారు. తన మిత్రుడైన డాక్టర్ కోల్స్ దాతృత్వంతో వారి అందించిన ఆర్థికసాయంతో అభివృద్ధి చేశారు. కర్నూలు జిల్లాకు స్టాంటన్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈసిఎం పాఠశాల విద్యార్థినిలకు కోల్స్ ఫౌండేషన్ వారు 60 మందికి పరీక్ష ప్యాడ్స్, జామెంట్రి బాక్సులు, పెన్నులు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో కోల్స్ ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు విజయ్ కుమార్, రమేష్ పాయి, పాస్టర్ రవికుమార్, రెవ. పాల్ ఆగస్టీన్, ముత్యాల భాస్కర్, పాఠశాల హెచ్ఎం ఆర్‌పి రాజరావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణి చేశారు.

# ప్రతి తల్లి బిడ్డ ఎదుగుదలకు కీలకం..

– ఘనంగా ఈసీసీఈ డే వేడుకలు..



**కోసిగి, డిసెంబరు 5, ప్రభాతవార్త :** ప్రతి తల్లి తన బిడ్డ ఎదుగుదలను బాధ్యతగా తీసుకుని పెంచేందుకు కృషి చేయాలని కోసిగి మేజరు గ్రామ కార్యదర్శి తిరుమలేశ ్వరరెడ్డి, కెజి స్కూల్ హెచ్ఎం. హేమంత్ కుమార్‌లు అన్నారు.. సీడీపివో నాగమణి ఆదేశాల మేరకు గురువారం కోసిగి 2వ సెక్టర్ అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో 13వ అంగన్‌వాడీ కేంద్రంలో ఈసీసీఈ డేని నిర్వహించారు.. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కాత్యాయిని ఆధ ్వర్యంలోనిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రీ స్కూల్ పిల్లల తల్లులను ఆహ్వానించి వారి యొక్క శారీరక మానసిక భావోద్వేగ భాషాభివృద్ధి గురించివివరించడమే కాకుండా అంగన్‌వాడీ కేంద్రంలో ఆటపాటల ద్వారా విద్యను ఎలా అభ్యసించేది చేసి చూపించడం జరిగింది.. ఈ కార్యక్రమంప్రతి నెల 5వ తేదిన ఈసీసీఈ డే నిర్వహించడం ఐసీడీఎస్ ఆనవాయితీ.. ఇందులో భాగంగానే పలు అంగన్‌వాడీ కేంద్రాలలో కార్యక్రమం జరిగింది. అనంతరం ముఖ్య అతిథులుగా హాజరైన మేజరు కార్యదర్శి తిరుమలేశ ్వరరెడ్డి, హెచ్ఎం. హేమంత్‌కుమార్‌లు మాట్లాడుతూ అంగన్‌వాడీ అంటేనేచిన్నారుల సంరక్షణ కేంద్రమని, మూడు నుంచి ఆరు సంత్సరాల లోపు పిల్లల మెదడు వేగంగా అభివృద్ధి చెందే దశ కాబట్టి ఆటపాటల ద్వారాఆ పిల్లల మెదడుపై అంగన్‌వాడీలు బలమైన ముద్రను వేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.. శిశువుకు మొదటి గురువు తల్లేనని, ప్రతి తల్లి బిడ్డల ఎదుగుదలలో కీలకం కాబట్టి, చిన్న తనంలోనే వారితో సమయం కేటాయించి వారిలో కలిగే అనేక ప్రశ్నలకు ఓపికతోసమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.. భావి భారత పిల్లల్న తయారు చేసే మొదటి పాఠశాల అంగన్‌వాడీనని, అంగన్‌వాడీకార్యకర్తలు ఉద్యోగాన్ని ఒక సామాజిక బాధ్యతగా భావించి పిల్లల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌ఓయువరాజు, ఆశవర్కరు రామకృష్ణమ్మ, టీచర్లు వరలక్ష్మి, లూసమ్మ, జ్యోతి, దేవి, భీమలింగమ్మ, ఆయా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.. అలాగే కోసిగిలోని 9వ అంగన్‌వాడీ కేంద్రం, 12వ అంగన్‌వాడీ కేంద్రంలలో టీచర్లు శైలజ, నాగలక్ష్మి, లత ఆధ్వర్యంలో ఈసీసీఈ డే కార్యక్రమం జరిగింది..

# 14న సాగు నీటి సంఘాలకు ఎన్నికలు

– మూడంచలుగా ఎన్నికల నిర్వహణకు కూటమి ప్రభుత్వం సన్నద్ధం
– గ్రామాలల్లో మొదలైన హడావిడి

**కోడుమూరు, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** ఈ నెల 14వ తేదిన సాగు నీటి సంఘాలకు ఎన్నికలను నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది. ఇప్పటికే పలు దఫాలుగా సాగు నీటి సంఘాల ఎన్నికల ప్రక్రియను వాయిదా వేస్తూ వచ్చిన ఈ ఎన్నికల నిర్వహణకు ఎట్టకేలకు కూటమి ప్రభుత్వం పది రోజుల్లో సాగు నీటి సంఘాల ఎన్నికలను నిర్వహించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నీటి పారుదల కింద ఉన్న నీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు కూటమి ప్రభుత్వం ఎన్నికల షెడ్యూల్డును ప్రకటించడంతో నీటి పారుదల కింద ఉన్న ఆయకట్టు రైతులకు నిర్వహించే ఎన్నికలకు వారి బలబాలను పరీక్షించేందుకు ఎవ్వరికీ వారు ఓటర్లను ఆకట్టుకునేందుకు ఉత్సాహం చూపుతున్నారు. దాదాపు గత ఆరేళ్ల నుంచి సాగు నీటి సంఘాలకు ఎన్నికల నిర్వహణ నిల్చిపోయిన వాటికి తిరిగి కూటమి ప్రభుత్వం ఈ ఎన్నికలను నిర్వహించేందుకు ముందుకు రావడంతో రైతులు ఎన్నికల బరిలో దిగేందుకు ఆయా గ్రామాలల్లో ఎన్నికల హడావిడి మొదలైంది. నీటి సంఘాల అధ్యక్షుల ఎంపికకు ముందుగా టీసీలను ఎన్నుకోవాల్సి ఉంటుంది. ఒక్కొక్క టీసీని రైతులంతా ఓటింగ్ ద్వారా ఎన్నుకుంటారు. ఆ తరువాత టీసీలుగా ఎన్నికైన వారితో డబ్ల్యుఏ ప్రెసిడింట్లుగా ఎన్నికైన వారు సబ్‌డివిజన్ స్థాయికి సాగు నీటి సంఘంకు అధ్యక్షులు, ఉపాధక్ష్యులను ఎన్నుకునే విధానాలకు రూపకల్పిన చేసింది. గాజులదిన్నే ప్రాజెక్టు కింద మొత్తం పది సంఘాలు ఉన్నాయి. వీటిలో కుడి కాల్వ కింద 7, ఎడమ కాల్వ కింద 3 సంఘాలు ఉన్నాయి. అదే విధంగా తుంగభద్ర దిగువ కాలువ కింద 16 నీటి సంఘాలు ఉన్నాయి. ఈ ఎన్నికల ప్రక్రియను టీసీలకు ఓటింగ్ విధానాలుండగా ఆ తరువాత ఎన్నిక కాబడే అధ్యక్షుల ఎన్నికలను టీసీలతో చేతులెత్తే విధానాలతో అధ్యక్షులను ఎన్నుకునేందుకు కూటమి ప్రభుత్వం రంగ ం సిద్ధం చేసింది. ఈ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సమాయత్తం చేసింది.

**సాగు నీటి సంఘాల అధ్యక్ష స్థానాలకు పోటీ పడుతున్న నేతలు :** కోడుమూరు నీటి పారుదల కింద దామోదరం సంజీవయ్యా సాగర్ (జీడీపీ), తుంగభద్ర దిగువ కాలువ కింద ఉన్న ఆయకట్టు దారులకు ఎన్నికల ప్రక్రియను నిర్వహించాల్సి ఉంది. వీటి కింద ఏర్పాటు చేసిన సంఘాలకు ఎన్నికలను నిర్వహించేందుకు ఇది వరకే నీటి పారుదల అధికారులు ఎన్నికల నిర్వహణపై సర్వం సిద్ధం చేశారు. తుంగభద్ర దిగువ కాలువ కింద 3 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు ఉన్నాయి. 3 డిసిల కింద 15 సాగు నీటి సంఘాలు ఉన్నాయి. ఈ సంఘాలకు ముందుగా టీసీలను ఎన్నికోవాల్సి ఉంది. వీటి ద్వారా ఎన్నికయ్యే డబ్ల్యుఏ అధ్యక్షులు తుంగభద్ర దిగువ కాలువ డివిజన్‌లో స్థాయిలో అధ్యక్షులను, ఉపాధ్యక్షులను ఎన్నికుంటారు. ఏది ఎమైన ఎంతో కాలం నుంచి ఎదురు చూసిన సాగు నీటి సంఘాల ఎన్నికల ప్రక్రియను కూటమి ప్రభుత్వం ప్రారంభించడంతో రైతు సంఘాల నేతలంతా నీటి సంఘాల స్థానాలకు జరిగే ఎన్నికలు రసవత్తరంగా జరుగనున్నాయి. సాగు నీటి సంఘాల స్థానాలను దక్కించుకోవాలనుకునే వారంతా టీసీలకు ఎన్నికైన వారి మెజార్టీ సభ్యులే సంఘాల అధ్యక్షులకు కీలకంగా మారనున్నాయి.

# ఉపాధ్యాయుని మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి



**కోవెలకుంట్ల, డిశంబరు 5, ప్రభాతవార్త :** రాయచోటి పట్టనంలోలోని కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఇజాజ్‌అహమ్మద్ మరణానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించడముతో పాటు ఇలాంటి సంఘటనలు పునరావృతము కాకుండా చర్యలు తీసుకోవాలని యస్‌టియు రాష్ట్ర మాజీ అదనపు ప్రదాన కార్యదర్శి గుంగుల వెంకట శివ ప్రసాదరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. రాష్ట్ర యఫ్ఎపిటిఓ పిలుపు మేరకు స్థానిక యంఆర్‌సి నందు జరిగినవటు వంటి నిరసన కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థుల దాడిలో ఫజికల సైన్స్ బోదిస్తున్న ఉపాధ్యాయుడు ఎజాజ్ అహ్మద్ ప్రాణాలు కోల్పోవడముచాలా విషాదకమని జరిగిన సంఘటనపై సమగ్ర విచారణ చేసి దోషులను తగిన విదముగా శిక్షించాలని ప్రభుత్వంను డిమాండు చేశారు. అనంతరం యంఈఓ వెంకట్రామిరెడ్డికి వినతి పత్రము అందించారు.

# పిల్లలను అంగన్‌వాడీ సెంటర్‌కు పంపించండి



**ఆళ్లగడ్డ, డిసెంబర్ 5, ప్రభాతవార్త:** చిన్నపిల్లలకు అంగన్‌వాడీలో పోషక ఆహారంతో పాటు ఆట వస్తువులు, విద్యలో మొదటి అభ్యాసంకు సంబంధించిన కార్డ్స్ వారికి అనుకూలంగా ఉన్నాయని చిన్నపిల్లలను సక్రమంగా అంగన్‌వాడీ సెంటర్‌లకు పంపాలని అంగన్‌వాడీ టీచర్ వెంకట సుమ తెలిపారు. గురువారం ఆళ్లగడ్డ 6వ అంగన్‌వాడీ సెంటర్‌లో తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర ్భంగా ఆమె మాట్లాడుతూ తల్లులలో రక్తం త్వరగా వృద్ధి కావాలంటే ఆకుకూరలు, కూరగాయలు ఎక్కువగా ఆహారంలో తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రతి ఇంటికి మునగచెట్టును నాటుకొని మునగాకును వాడాలని తెలిపి పోషక ఆహారంపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఆశా వర్కర్‌లు, అయాలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను సన్మానించిన కొణిదెల పుల్లారెడ్డి రాయలసీమ సలాం



**బనగానపల్లెరూరల్, డిసెంబర్5, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక కస్బా ప్రాథమిక పాఠశాల నందు విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు సత్యప్రకాష్, ప్రతాప్‌లు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు సాధించిన సందర్భంగా పట్టణానికి చెందిన తేదేపా నాయకులు, శ్రీ విష్ణు ఫౌండేషన్ అధినేత కొణిదెల పుల్లారెడ్డితోపాటు బనగానపల్లె నియోజకవర్గం ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాంలు పూలమాలలు, శాలువలతో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొణిదెల పుల్లారెడ్డి, రాయలసీమ సలాంలు మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గం పేరు ప్రఖ్యాతను నిలిపే విధంగా రా ష్ట్రస్థాయిలో మరియు జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అందుకున్న సత్యప్రకాష్, ప్రతాప్‌లను సన్మానించడం మాకు ఎంతో ఆనందంగా ఉందని అలాగే మున్ముందు మరెన్నో అవార్డులను దక్కించుకుని ఉన్నత పదవులను చేపట్టాలని వారు ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో టీచర్ నాగరాజు, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాదిలింగేశ్వరస్వామి ముఖద్వారం ప్రారంభోత్సవం



**హోలహర్వి, డిసెంబర్05, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన హోలహర్విలో బాపురం, గూళ్యం గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారిలో ఏర్పాటు చేసిన శ్రీ గాదిలింగేశ్వరస్వామి ముఖ ద్వారం ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణలో భాగంగా స్వామివారి ముఖద్వారం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆకు పూజలు, పంచామృతాభిషేకం, జలాభిషేకం, గంగపూజ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీ గాదిలింగేశ్వరస్వామి చిత్రపటాన్ని ఊరేగింపు చేశారు. స్వామివారికి ప్రత్యేక భజన కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

# విష స్వరాలకు నిలయంగా ఆత్మకూరు ప్రభుత్వ కార్యాలయాలు

: పాత భవనాలు కావడంతో ఆవాసం చేసుకున్న విష స్వరాలు
: విధి నిర్వహణలో భయందోళనకు గురవుతున్న ప్రభుత్వ ఉద్యోగులు
: ఏ క్షణమైన విష స్వరాలు కుర్చిలపై పడే అవకాశాలు మెండుగా
: విష స్వరాలతో కలసి విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు







**ఆత్మకూరు, డిసెంబర్05, ప్రభాతవార్త:** విష స్వరాలకు నిలయంగా ఆత్మకూరు ప్రభుత్వ కార్యాలయాలు నెలకొన్నాయని చెప్పవచ్చు. సంవత్సరాల తరబడి ప్రభుత్వ కార్యాలయాలోనే విష సర్పాలు ఆవాసాలు చేసుకున్నట్లు సమాచారం. పాత భవనాలు కావడంతో విష సర్పాలు అధికారుల కళ్ళ ముందరనే తిరగడంతో విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులు భయందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వ ఉదో ్యగులు కుర్చిలపై కుర్చున్న విష సర్పాలు పాత భనవాల పై నుంచి అధికారుల టేబులు, కుర్చిలపై పడడం విశేషం. ఎప్పుడు ఈ మూడు కార్యాలయాల చుట్టు విష సర్పాలు తిరుగుతునే ఉంటాయి. ఉదో ్యగుల రికార్డు గదులోకి వెళ్లాలంటే విష సర్పాల బెడద అధికంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఆత్మకూరు రెవెన్యూ కార్యాలయం, సబ్ ట్రెజరి, సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో పాములు ఏదో ఒక ఉదో ్యగికి కనిపిస్తునే ఉంటాయి. గతంలో ఓ అధికారి కార్యాలయంలో కుర్చిమీద కుర్చోని విధులు నిర్వహిస్తున ్న సమయంలో ఓ విష స్వరం భవనం నుంచి కుర్చి మీదపడడంతో ఆ అధికారి భయందోళనకు గురైన్నట్లు సమాచారం. సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో పాత రికార్డులు చూసే క్రమంలో రికార్డు బుక్కులో పాములు ఉండడంతో ఆ సిబ్బంది భయందోళనకు గురైయ్యారు. సంవత్సరాలు గతించి పాత భవనాలు ప్రభుత్వ కార్యాలయాలు ఉండడంతో ఈ మూడు కార్యాలయాలో విష సర్పాల మద్యలో ప్రభుత్వ ఉదో ్యగులు విధి నిర్వహణలు చేయక తప్పడం లేదు. ఏదిఏమైన్నప్పటికి ప్రభుత్వ ఉదో ్యగులు, విష స్వరాలతో భయాందోళనకు గురి కాకుండా ఉన్నతాధికారులు నూతన భవనాలను ఏర్పాటు చేసే విదంగా చొరవ తీసుకోవాలని పలు ప్రభుత్వ ఉదో ్యగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# సంఘసేవకునికి మధర్ థెరిసా అవార్డు



**చాగలమర్రి, డిసెంబర్ 5, ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలోని అనాధరక్షక్ సేవా ఫౌండేషన్ వ ్యవస్థాపకులు వల్లంకొండు సాయి సుదర్శన్‌కు మధర్‌థెరిసా సేవా రత్న అవార్డు లభించింది. గత నాలుగు సంవత ్సరాలుగా స్వచ్ఛందంగా నిస్వార్థసేవ చేస్తున్నటువంటి అనాధరక్షక్ సేవా ఫౌండేషన్ సంఘ సేవకులకు పోరుమామిళ్ళ పట్టణంలోని మధర్‌థెరిసా ఫౌండేషన్ వారు అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత ్సవం సందర ్భగా మధర్‌థెరిసా సేవా రత్న పురస్కారం అందించారు. స్వచ్ఛందంగా సేవ చేసిన ప్రతిఒక్కరిని అభినందించాలన్న సంకల్పంతో గురువారం ఈ అవార్డును అందజేశారు. ఈఅవార్డుకు అనాధరక్షక్ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వల్లంకొండు సాయి సుదర్శన్‌రావుకు లభించడం పట్ల పలువురు అభినందించారు. ఈఅవార్డును ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి, చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, చిత్తా శేఖర్‌రెడ్డిచేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడం జరిగిందన్నారు. సుదర్శన్ మాట్లాడుతూ నిస్వార్థంగా ప్రజలకు సేవచేయడంలోనే ఈపురస్కారం లభించడం గతంలో కూడ ఎన్నో అవార్డులు అందుకున్నానని ఈవన్నికూడ జన్మనిచ్చిన తల్లిదండ్రులు, అధ్యాత్మికంగా విద్య నేర్పిన ఉపాధ్యాయుల గొప్పతనం అన్నారు. ఈకార్యక్రమంలో పలువురు స్వచ్ఛంద సేవా సంస్థల వారు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడిపై దాడి చేసి హత్య చేసిన వారిని శిక్షించాలి

– ఉపాధ్యాయుల రక్షణకు ప్రత్యేక చట్టాలు చేయాలి : ఎస్టీయూ నాయకులు



**ఆదోనిలీగల్, డిశంబర్05, ప్రభాతవార్త;** అన్నమయ్య జిల్లా రాయచోటిలోని కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత ఉర్దూ పాంఠాలలో భౌతికశాస్త్ర పాఠశాల సహాయకులుగా పనిచేస్తున్న ఎజాస్‌అహ్మద్‌ని అదే పాఠశాలకు చెందిన విద్యార్థులు దాడి చేసి హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎస్టీయూ రాష్ట్ర సహాధ్యక్షులు సి.నాగరాజు, రాష్ట్ర పురపాలక కన్వీనర్ జి.వీరచంద్రయాదవ్ తెలిపారు. ముందుగా ఆదోని డివిజన్ సబ్‌కలెక్టరేట్ కార్యాలయం ముందు ఉపాధ్యాయుడు మృతికి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కారకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల రక్షణకు ప్రత్యేక చట్టాలు తేవాలని సబ్‌కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌కు వినతి పత్రం అందజేశారు. గతంలో ఇలాంటి ఘటనలు ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడా జరగలేదని, ఈ సంఘటనతో రాష్ట్రంలో ఉపాధ్యాయ లోకం ఉలిక్కిపడి ఉక్కిరిబిక్కిరి అయ్యిందన్నారు. చేయని తప్పులకు ఉపాధ్యాయులు శిక్షలు అనుభవిస్తూ ఉంటే ఉపాధ్యాయుని హత్య ఘటన ఉపాధ్యాయవర్గాన్ని ఉక్కిరిబిక్కిరి చేసిందన్నారు. ఈ హత్యను పూర్తి స్థాయిలో విచారణ జరిపి మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. మృతిచెందిన ఉపాధ్యాయుడు కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలన్నారు. ఉపాధ్యాయులు రక్షణకు మిగతా ఉద్యోగులు బ్యాంకు, డాక్టర్లు వలే ఉపాధ్యాయుల రక్షణకు ప్రత్యేక చట్టాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు కె.రవి, లోక్యనాయక్, సుధాకర్, భీమరాజు, రాజా సతీష్, ఖలీల్, గురురాజా, గురుస్వామి, మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# 11న డి.ఈ.ఓ.కార్యాలయం వద్ద నిరసనను జయప్రదం చేయండి



**నందికొట్కూరు, డిసెంబర్ 5, ప్రభాతవార్త:** విద్యాశాఖ అసంబద్ధ నిర్ణయాలకు వ్యతిరేకంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 11 వ తేదీన అన్ని జిల్లాల డి.ఈ.ఓ.కార్యాలయాల వద్ద చేపట్టే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.సుధాకర్, జిల్లా కార్యదర్శి ముర్తుజావలి పిలుపు నిచ్చారు. గురువారం స్తానిక మండల విద్యాధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు గత ప్రభుత్వంలో విపరీతంగా ఉపాధ్యాయులపైన పని ఒత్తిడి ఉండేదని, కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా ఏ మార్పులేదని అదే ఒత్తిడి కొనసాగుతున్నదని, విద్యాశాఖ అధికారుల అసంబద్ధ నిర్ణయాలు ఈ గంధరగోళానికి కారణమని వారు తెలిపారు. పదో తరగతి విద్యార్థుల సంసిద్ధత పేరుతో ఇటీవలే విడుదల చేసిన కార్యాచరణ ప్రణాళిక ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేస్తున్నదని, ఇందులో బాగంగా ఆదివారాలు మిగితా సెలవు దినాలలో కూడా ఉపాధ్యాయులు పని చేయాల్సి ఉంటుందని వారు తెలిపారు. ఒక పక్కా ఆపార్ నమోదు, యుడైస్ పిల్లల హాజరు ఆన్‌లైన్ చేయడం, గూగుల్ లింక్‌లు ఫిలప్ చేయడం, ట్రైనింగులకు హాజరు కావడం, హెడ్‌మాస్టర్ మీటింగ్‌లు, నెట్‌వర్క్‌లు, సర్వర్లు పని చేయక ఉపాధ్యాయులు మానసిక ఒత్తిగడికి గురిఅవుతున్నారని వారు ఆంధోళన వ్యక్తం చేశారు. ఇన్ని రకాల భోధనేతర కార్యక్రమాలు ఉపాధ్యాయులను భోధనకు దూరం చేస్తున్నాయని, దీంతో విద్యార్థుల తల్లిదండ్రులలో ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకం సన్నగిల్లు తున్నదని వారు ఆవేధన వ్యక్తం చేశారు. కావున ఈ నెల 11న భోధనేతర కార్యక్రమాలను రద్దు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారుల కార్యాయలయం వద్ద నిరసన నిర్వహిస్తామని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో వెంకటప్రభాకర్‌రెడ్డి, సత్యనారాణ, రాముడు, ఇలియాస్ బేగ్, వాసు, వేంకటేశ్వర్లు, చంద్రశేఖర్, వెంకటరమణ, నాగరాజు, రహిమాన్, జయ, సూర్యరాజు, జగదీష్, అబ్దుల్ సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

# బేడ బుడగ జంగం కులాన్ని షెడ్యూల్డ్ కులాల జాబితాలో చేర్చాలి

**- ఏపి ప్రభుత్వ ప్రతిపాదన అమోదించాలి**

**-నంద్యాల యం.పి. బైరెడ్డి శబరి**



**నంద్యాల హాస్పటల్,డిసెంబర్ 5,ప్రభాతవార్త:**
ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న బేడ బుడగ జంగం కులాన్ని షెడ్యూల్డ్ కులాల జాబితాలో చేర్చాలని ఢిల్లీలో కేంద్ర సామాజిక న్యాయం.సాధికారత మంత్రి డాక్టర్. వీరేంద్ర కుమార్‌కు నంద్యాల ఎం.పి.లోక్‌సభ టిడిపి డిప్యూటి ఫ్లోర్ లీడర్ డాక్టర్.బైరెడ్డి శబరి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎం.పి. మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్‌లోని బేడ బుడగ జంగం కులం చారిత్రాత్మకంగా అట్టడుగున ఉన్న సమూహా ం అని, కేంద్రస్థాయిలో షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) జాబితాలో చేర్చాల్సి న అవసరం ఉందన్నారు. బేడ బుడగ జంగం కులం ఒక సంచార సమాజం మానవ శాస్త్ర, సాంస్కృతిక లక్షణాలలో విభిన్నమైనదని, వీరి పూర్వీకులుజీవనోపాధి కోసం వివిధ సరిహద్దు ప్రాంతాలకు వలస వచ్చారని, శతాబ్దాలుగా వారు జానపద కళలను ప్రదర్శిస్తున్నారని కానీ వారి సంచార జీవనశైలి కారణంగా వారు ఏ నిర్దిష్ట గ్రామ సమాజంలో కలిసి పోలేదన్నారు. ఇది సమాజిక హోదా ఆర్థిక శక్తి లేదా రాజకీయ ప్రాతినిద్యం లేని తీవ్ర ధుర్భరమైన స్థితిలో సమాజాన్ని వదిలివేసిందని, సమాజంలో విద్యలో వెనుకబడి అత్యంత పేదరికంలో ఉందని, వారి కష్టాలను గుర్తించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బేడ బుడగ జంగం కులస్థులకు న్యాయం చేసేందుకు నిబద్దతతో కృషి చేసింది. రాష్ట్ర ప్రభుత్వం 2019, 20123లో ఆవర్గాన్ని ఎస్సీ జాబితాలో చేర్చేందుకు అమోదం తెలుపుతూ వారి రిజర్వేషన్ హక్కులను పరిష్కారిస్తూ తీర్మానం చేసిందని ఎం.పి. కేంద్ర మంత్రికి వివరించారు. సంఘం యొక్క ఎథ్నోగ్రాఫిక్ అధ్యయనాలు దీనికి మద్దతు ఇచ్చాయని ప్రత్యేకించయి 06.10.2023 నాటి ఉత్తరం నెం. 7297/ఎస్ధభ్యూ-సివి/2008 ద్వారా ఇటీవలి ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వానికి పంపడం అయిందన్నారు. దీని కింద 61 లోని ప్రాంతీయ భేదాల చట్టం 2002 సవరణ కోసం ఒక నివేదిక సమర్పించబడిందన్నారు. బేడ బుడగ జంగం కులానికి షెడ్యూల్డ్ రిజర్వేషన్ హక్కులు కల్పించండని అయినప్పటికి రాష్ట్రస్థాయిలో ఈ ప్రయత్నాలు అమోదాలు ఉన్నప్పటికి సంఘం ఇప్పటికి భారత ప్రభుత్వం నుండి తుది అమొదం కోసం వేచి ఉందని ఎం.పి.తెలిపారు. దీర్ఘకాలంగా ఉన్న సమస్యను పరిష్కారించి బేడ బుడగజంగం కులాన్ని షెడ్యూల్డ్ కులాల జాబితాలో చేర్చే హాక్కును కల్పిస్తూ నిర్ణయం తీసుకుంటారని ఈ చేరిక సమాజం ఎదుర్కోంటున్న చారిత్రకఅన్యాయాలను సరిద్దిద్దడమే కాకుండా తరతరాలుగా కష్టాలు అనుభవిస్తూన్న ఈ సంచార దళితులజీవితాల్లో వెలుగులు నింపడంతో పాటు వారికి అభ్యున్నతిని కూడా అందిస్తుందని బేడ బుడగ జంగం కులస్థులకు న్యాయం జరగాలని వారి రాజ్యాంగ హాక్కులు ఎట్టకేలకు పునరుద్దబడాలని ఆమె తెలిపారు.ఈ విషయంలో అవసరమైన చర్యను వేగవంతం చేయాలని ఎం.పి.తెలిపారు.

# కూటమి ప్రభుత్వంలో.. ప్రతి రోజు విషాద ఘటనలే

**- పాఠశాలల రూపురేకలు మార్చిన ఘనత వై.యస్.జగన్‌దే**



**నందికొట్కూరు,డిసెంబర్ 5,ప్రభాతవార్త:**
కూటమి ప్రభుత్వంలో ప్రతి రోజు చిన్నారులపై జరుగుతున్న దాడులు, ప్రమాదాలు జరుగుతున్నాయని ఇది ప్రభుత్వ నిర్లక్ష్యం వలనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని, నందికొట్కూరు నియోజకవర్గంలో ఇటీవలే ముచ్చుమర్రిలో బాలిక అదృశ్యం ఈ రోజు పాఠశాలలో ప్రహారీ గోడ కూలి చిన్నారి మృతి చెందడంతో ప్రభుత్వ నిర్లక్ష్యం కళ్ళకు కట్టినట్లుగా కనిపిస్తున్నదని నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త డాక్టర్.దారా సుధీర్ తెలిపారు. పట్టణంలోని ఉర్దు ప్రాథమిక పాఠశాలలో ప్రహారీగోడ కూలి రెండవ తరగతి షేక్ అస్రా మోయిన్ మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆయన గురువారం బాలిక కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతు నేడు పిల్లలను పాఠశాలలకు పంపాలంటే తల్లిదండ్రులు భయపడుతున్నారని, రాష్ట్రంలో ప్రతి రోజు ఎక్కడో ఒక చోట మానభంగాలు, హత్యలు చోటు చేసుకుంటున్నాయని, దీనికి ప్రభుత్వం భాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. 2019 నుండి 24 వరకు జగన్‌మోహాన్‌రెడ్డి విద్యకు ప్రాధాన్యత ఇస్తూ పాఠశాలల రూపు రేఖలు మార్చారని, విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్స్, అమ్మఒడి సకాలంలో అందించారని ఆయన తెలిపారు. అధికారం కోసం చంద్రబాబునాయుడు సూపర్‌సిక్స్ పథకాలు చెప్పాడని అవి అమలు కావడంలేదని, వాటిని ప్రజలు భారీ మెజార్టీ ఇచ్చారని ఆ ప్రజలే తొందరలోనే తగిన గుణపాఠం చెబుతారని ఆయన తెలిపారు.నియోజకవర్గంలోని ప్రజలకు పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహాన్‌రెడ్డి, బైరెడ్డి సిద్దార్థరెడ్డి ఆదేశాల మేరకు నిత్యం అండగా ఉంటామని, ఎవరు ఆధైర్యపడవద్దని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా పట్టణ అధ్యక్షుడు మన్సూర్ అహ్మద్, కౌన్సిలర్ నాయబ్,నాయకులు జనార్థన్, వెంకటేశ్వర్లు, జబ్బార్‌మియ్య,రవి తదితరులు పాల్గొన్నారు.

# రైతు పొలంలో మోటర్ పైపులు ధ్వంసం

**- మోటర్,పైపులను కోసేసిన దుండగులు**

**- పోలీసులకు రైతు ఫిర్యాదు -విచారణ చేస్తున్న పోలీసులు**



**మంత్రాలయం,డిసెంబర్ 5,ప్రభాతవార్త:**
మంత్రాలయం మండలం మాధవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని మాలపల్లి గ్రామంలోని ఓరైతు పొలంలో గుర్తుతెలియని వ్యక్తులు వ్యవసాయ మోటర్,పైపులను ధ్వంసం చేశారు.ఈ సంఘటన బుధవారం రాత్రి జరిగింది.రైతు మల్లిఖార్జునస్వామి తెలిపిన వివరాల మేరకు గ్రామంలో ఉన్న తమసొంత పొల ంలో సాగునీటి కొరకు మోటర్,పైపులను వేశామన్నారు.అయితే ఎవరో గుర్తుతెలియని దుండగులు రాత్రి సమయంలో తమపొలంలో ప్రవేశించి మోటర్,పైపులను ధ్వంసం చేశారన్నారు.పైపులను కోసినట్లు తెలియజేశారు.ఉదయం తానుపొలానికి వెళ్ళి గమనించగా అప్పటికే మోటర్,పైపులు ధ్వంసం అయినట్లు గుర్తించామన్నారు. వెంటనే మాధవరం పోలీసులకు సమాచారం అందిచామన్నారు. మోటర్,పైపులను ధ్వంసం చేసిన దుండగులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.మాధవరం ఎస్ఐ విజయ్‌కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రైతు తెలియజేశారు.

# పాఠశాలను సందర్శించిన జిల్లా వైద్యాఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ



**బనగానపల్లె, డిసెంబర్5, ప్రభాతవార్త:**
బనగానపల్లె మండలం టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కైప సచివాలయం పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆర్.వెంకట రమణ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి వెంకటరమణ మాట్లాడుతూ విద్యార్థులందరికి ఆర్‌బీఎస్‌కే కార్డ్ స అదే విధంగా ఎన్‌సీడీసీడీ30 భాగంగా మెడికల్ ఆఫీసర్ మరియు స్టాఫ్‌ను అందరికి ఎత్తు, బరువు, హెచ్‌బీ టెస్ట్‌లు అందరికి తనిఖీ చేశామన్నారు. అలాగే విద్యార్థులందరికి ఆర్‌బీఎస్‌కే కార్డ్స్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే విద్యార్థులందరికి ప్రతి గురువారం రక్తహీనత గురించి ఐరన్ మాత్రలు వేసుకుంటున్నారా లేదా అనే విషయాన్ని అడిగి తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శివశంకరుడు, ఎంపీహెచ్‌ఈవో నల్లగట్ల వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, ఏఎన్ఎం అబేదా, ఎంఎల్‌హెచ్‌పీ ఛార్మిల మరియు ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# అనుమానిత కేసులను వైద్యాధికారిచే నిర్ధారించి చికిత్సలు అందించాలి



**కర్నూలు హాస్పిటల్, డిసెంబర్ 5, ప్రభాతవార్తః**
అనుమానిత కేసులను వైద్యాధికారిచే నిర్ధారించి తగు చికిత్సలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.ఎల్ భాస్కర్ పేర్కొన్నారు. గురువారం జోహరాపురం-2 యుపిహెచ్‌సిని తనిఖీచేసి రికార్డులు పరిశీలించారు. ఈసందర ్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి మాట్లాడుతూ ఆరోగ్యసేవల కొరకు వచ్చిన వారిని మొదట డేటా ఎంట్రి అపరేటర్ దగ్గర ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డు (ఈహెచ్‌ఆర్) నందు వారి ఏబిహెచ్‌ఏ ఐడి (అయిస్మాన్ భారత్ హెల్త్ అకౌంట్) ద్వారా నమోదు చేసుకున్న తరువాత ల్యాబ్, ఫార్మసీలకు పంపి తగు ఆరోగ్యపరీక్షలు సేవలు, చికిత్సలు అందించి మందులు ఇచ్చి ఆ వివరాలను ఈహెచ్‌ఆర్ నందు అప్లోడ్ చేయాలని అదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్‌సిడి-3 సర్వేలో భాగంగా ఏఎన్ఎం, ఆశా ఒక టీమ్‌గా వెళ్లి రోజుకు ఐదు గృహాలను సందర్శించి ఆ వివరాలను సంబంధిత యాప్ నందు అప్లోడ్ చేయాలని అదేశించారు.

# అంకిరెడ్డి పల్లెలో మహిళ ఆత్మహత్య

**కొలిమిగుండ్ల, డిసెంబర్ 5, ప్రభాతవార్తః**
కొలిమిగుండ్ల మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లె గ్రామంలో సుగాలి సోనిబాయి (45) అను ఆమె తనకు ఆరోగ్యం సరిగా లేదని తన ఇంట్లో ఏవరు లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోగా భర్త మంగే నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొలిమిగుండ్ల సిఐ రమేష్‌బాబు కేసునమోదుచేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

# పండుగవాతావరణంలో జరిగే ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల సభకు హాజరు కండి



**నంద్యాల, డిశంబరు 5,ప్రబాతవార్తప్రతినిధి**
ఈ నెల 7వ తేదినజిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వం పాఠశాల్లో ఎద్దఎత్తున పండుగ వాతావరణములో నిర్వహించే ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల బారీ సమావేశానికి ప్రతి ఒక్కని అహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టరు రాజకుమారని గురవారము వెల్లడించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నమెగా పేరేంట్ టీచర్,సమావేశంలో ప్రజా ప్రతినిదులు పూర్వపు విద్యార్థులు పురప్రముఖులు గ్రామ ప్రజలు,తల్లిదండ్రుడు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కలెక్టరు తెలిపారు. జిల్లాలో 995 ప్రాథమిక పాఠశాలులు 110 ఉన్నత ప్రాదమికోన్నత పాఠశాలలు 294 ఉన్నన పాఠశాలల్లో వేరసీ మొత్తం 1399 పాఠశాలల్లో పెద్ద ఎత్తున మెగా ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల సమావేవాన్ని నిర్వహిస్తు న్నట్లు కలెక్టరు తెలిపారు. పాఠశాల విద్యార్తులు తయారు చేసిన అహ్వాన పత్రికలతో అందరినీ అహ్వానించడము జరిగిందన్నారు. పాఠశాలల్లో విద్యాను అభ్యసిస్తున్న 1.5లక్షల మంది విద్యార్థులకు హోలీస్టిక్‌ప్రోగ్రెస్ కార్డులు ఇస్తున్నట్లుకలెక్టరు వెల్లడిం చారు. ప్రతి విద్యార్థి పాఠ్యాంశాల ప్రగతితో పాటు విద్యార్థుల్లో దాగివున్న నూఐపుణ్యాం అటలు, క్రీడలు లాంటి విన్యాసాలలో ప్రావీన్యత తోటి విద్యార్థులతో ప్రవర్తన బావవ్యక్తీకరణపరస్పర సహకారం నాయకత్వ లక్షణాలు తదితర విషయాలన్నింటిని క్షుణంగా అద్యయనము చేసి సమావేశముంలో చర్చించేలా నిర్దేశించిన షెడ్యూల ప్రకారము చర్యలు తీసుకుంటు న్నట్లు కలెక్టరు తెలిపారు.విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభనుగుర్తించి అ మేరకు శిక్షణ ఇచ్చేందుకుకూడా చర్యలు తీసుకుంటామన్నారు. అంతేకాకుండా ప్రతి విద్యార్తి యొక్క అరోగ్యనికి కూడా పరీక్షిఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలలో సంబందిత విషయాలను కూడా తెలియ చేయడము జరుగుతుంద న్నారు. ఇప్పటి వరకు 31పాఠశాలల్లో నిర ్వహించామ న్నారు. మిగిలిన అన్ని పాఠశాల్లోకూడా స్క్రీన్‌టెస్టు నిర్వహించి విద్యార్థుల అరోగ్యంపై ప్రత్యేక శ్రద్ద తీసుకుంటామని కలెక్టరు వివరించారు.అదే రీతిలో పాఠశాలలకు కూడా గ్రేడింగ్ ఇవ్వడము జరుగుతుంద న్నారు. పూకర్వ విద్యార్థులను ప్రత్యేకంగా అహ్వానించి వారి సలమాలు సహకారము తీసుకుని పాఠశాలల అబివృద్దికి మరింత కృషి చేస్తున్నట్లు కలెక్టరు తెలిపారు. పాఠశాల్లో హజరైన అమ్వానితులందరికి శుభదిన ్భోజనము ఏర్పాటు చేస్తేన్నట్లు కలెక్టరు తెలిపారు. డిశంబరు 7వ తేదిన పండుగ మెగా ఉపాధ్యాయ తల్లిదండ్రుల బారీ సమావేవానికి అందరేఊ హాజరై విజయవంతము చేయాలని కలెక్టరు కోరారు.

# ప్రభుత్వాన్ని నిలదీసేందుకు అసెంబ్లీకి ఎందుకు వెళ్లలేదు జగన్‌రెడ్డి



**కర్నూలు హాస్పిటల్, డిసెంబర్ 5, ప్రభాతవార్తః**
రాష్ట్రంలో గడిచిన ఐదు సంవత ్సరాల కాలంలో జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా సాగించిన అప్రజాస్వామిక పాలనతో విసిగి వేసారిపోయిన రాష్ట్ర ప్రజలు 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమిని గెలిపించి చరిత్రలో ఎన్నడు లేనివిధంగా కనీసం ప్రతిపక్ష హోదా కూడ రాకుండా వైఎస్సా ర్‌సీపీని ఘోరంగా ఓడించారని గెలిచిన 11 మంది సభ్యులు ఎందుకు శాసన సభకు హాజరు కాలేదని కర్నూలు పార్లమెంటు అధ్యక్షులు పి తిక్కారెడ్డి జగన్‌ను సూటిగా ప్రశ్నించారు. గురువారం వారు పత్రికల వారితో మాట్లాడుతూ రాష్ట్రాన్ని సమూలంగా దోచుకొని అభివృద్ధి ఏమిటో రా ష్ట్ర ప్రజలకు తెలియకుండా, తాడేపల్లి ప్యాలెస్‌కు పరిమితమై పరదాల చాటున పాలన సాగించిన జగన్‌మోహన్‌రెడ్డి, వైసీపీ నాయకులు ఇంకా ప్రజలు ఇచ్చిన షాక్ నుండి కోలుకోలేదని వారికి ఇంకా జ్ఞానోదయం కలుగలేదన్నారు. కూటమి ప్రభుత్వం వైఫల్యాలు అంటూ నీతికథలు చెబుతున్న జగన్‌మోహన్‌రెడ్డి గతాన్ని విస్మరించవద్దు. తాను అధికారంలో ఉండగా విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించని కారణం గా ఎంతో మంది విద్యార్థులు సకాలంలో సర్టిఫికెట్ల అందక ఉద్యోగ అవకాశాలు కోల్పోయారన్న విషయాని ్న అప్పుడు మరిచార జగన్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తనకున్న పాలన అనుభవంతో రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తు రాష్ట్ర ప్రజలకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామిలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తు ముందుకు వెళ్తున్నారు. ఇప్పటికే సామాజిక పెన్షన్లు పెంపు, అన్నక్యాంటీన్లు, ఉచిత ఇసుక, ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణి, డిఎస్సీ ద్వారా టీచర్ పోస్టుల భర్తీకి చర్యలు వంటి వాటిని కూటమి ప్రభుత్వం చేపట్టి అమలులోకి తెచ్చిందన్నారు. త్వరలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామిలను నెరవేర్చడం జరుగుతుందన్నారు. జగన్‌లా ఇచ్చిన మాటను విస్మరించే తత్వం చంద్రబాబుకు లేదని తెలిపారు.

# వైఎస్సార్‌సీపీ కురువ సంఘం ప్రసిడెంట్‌గా గడ్డం రామకృష్ణ



**కర్నూలు హాస్పిటల్, డిసెంబర్ 5, ప్రభాతవార్తః**
రాష్ట్ర వైఎస్సా ర్‌సీపీ పార్టీ తరుపున రాష్ట్ర కురువ సంఘం ప్రసిడెంట్‌గా కర్నూలుకు చెందిన గడ్డం రామకృష్ణను నియమించడం జరిగింది. ఈసందర్భంగా గడ్డం రామకృష్ణ మాట్లాడుతూ ఈపదవి దక్కినందుకు పార్టీ ప్రసిడెంట్ అయిన వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈపదవిలో ఉన్నంత కాలం ఎటువంటి మచ్చరాకుండా చూసుకుంటానని రాష్ట్ర కురువ సంఘం సోదరులకు ఏ కష్టం వచ్చినా అండగా నిలబడి తనకు చేతనైన సాయం చేయడానికి అన్నివేళల్లో సిద్దంగా ఉంటానని రామకృష్ణ తెలిపారు.

# పద్మావతి నగరులో వైడింగుచేసినరోడ్డు స్వర్గీయ భూమా నాగిరెడ్డి పేరుపెట్టండి



**నంద్యాల, డిశంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి**
నంద్యాల పట్టణంలో పద్మావతి నగరులో 80అడుగుల వెడల్పుతో వైడింగు చేసిన స్వర్గీయ భూమా నాగిరెడ్డి పేరును పెట్టాని మాజీ యంయల్ఎ భూమా బ్రహ్మానందరెడ్డి కమీషనరును కోరారు. గురువారము నంద్యాల మాజీ యంయల్ఎ భూమా బ్రహ్మనందరెడ్డి మున్సుపల కమీషనరు నిరింజన్‌రెడ్డి కలిశారు అసందర్బముగా నంద్యాల పట్టణంలో పద్మావతి నగరు అర్చి నుండి సాయిబాబా అర్చి వరకు 80అడుగులు రోడ్డు వైడింగ్ చేయించారని చెప్పారు అందుకే అరోడ్డు భూమా నాగిరెడ్డి రోడ్డుగా నామకరణము చేయాలని కోరారు.గతంలో అలాగే తెలుగు దేశం పార్టి ఇచ్చన అనుమతులను జివోను అమలుచేయాలని, కోరారు.

# మంచి తనానికి మారుపేరు టిడిపి నాయకులు కీ.శే.సాయి విజయ

**: నెహ్రూనగర్‌లో గ్రామశివారులో సాయిబాబ ఆలయనిర్మాణ స్థలదాత**

**: సాయి విజయ మరణం గ్రామానికి తెలుగు దేశం పార్టీకి తీరనిలోటు**

**: సాయి విజయకు శ్రద్దాంజలి ఘటించిన తెలుగుదేశం పార్టీ నాయకులు**



**పగిడ్యాల, డిశంబరు 5,ప్రభాతవార్త**
మంచి తనానికి మారుపేరు స్నేహశీలి, టిడిపి నాయకులు కీ.శే. బి.సాయి విజయ, నెహ్రూనగర్ గ్రామశివారులో శ్రీసాయిబాబ ఆలయ నిర్మాణం కోసం తన సొంత పొలంలో 56 సెట్లు అందజేసిన దాత, ఆయన మరణం గ్రామానికి తెలుగుదేశంపార్టీకి తీరని లోటని తెలుగుదేశం పార్టీ నాయకులు లోకానందరెడ్డి, రామిరెడ్డి, హేమసుందరాజు అన్నారు. నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం నెహ్రూనగర్ గ్రామంలో గురువారం రాత్రి కీ.శే. సాయి విజయకు సంతాప కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలువేసి నివాళ్ళుఅర్పించారు. ఈ సందర్బంగా తెలుగుదేశం నాయకులు హేమసుందరరాజు , చేపల లక్ష్మన్న, సహచరులు మాట్లాడుతూ చేపల వ్యాపారంలో ఆరితేరిన వారనీ, చేపల వేపారం చేయడంతో ఆయన పేరు సాయి విజయ అయితే చాపల విజయగా ఉమ్మడి కర్నూలు జిల్లాలోని వివిధప్రాంతాలలో సుపరిచితుడయ్యారన్నారు. నెహ్రూనగర్ నుండి కలకత్తాకు చేపలను ఎగుమతి చేసిన ఏకైక వ్యక్తి సాయి విజయ అన్నారు. చేపల వ్యాపారం చేస్తూ తన కింద గుమస్తలుగా పనిచేసిన వారికి కూడా వ్యాపారంలో మెలుకువలు నేర్పించి వారిని ఆర్థికంగా ఎదిగడానికి ఎంతో సహకరించారన్నారు. వ్యాపారంలో వచ్చిన ఆదాయంతో పేదలకు తనకు సహాయం సహకారాలు అందించేవారన్నారు. సమాజ సేవ కలిగిన, ఆధ్యాత్మిక చింతనతోపాటు శిర్ ్డిసాయి బాబ ఆలయ నిర్మాణంలో ప్రధాన భూమిక పోషించారన్నారు. వ్యవసాయ పాడిపరిశ్రమలో మంచి పట్టుఉన ్న వ్యక్తిఅనీ తన చిరకాల మిత్రుడు మృతి చెందడం చాలా బాదకరమనీ ఆయన సన్నిహితులు స్నేహితులు తనతో ఉన్న అనుబందాన్ని జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కెడిసిసి ఛైర్మెన్ మల్లికార్జునరెడ్డి, ఆలూరు ఎక్సైజ్ సిఐ లలితాదేవి, విశ్రాంత హెడ్‌కానిస్టేబుల్ పెద్దన్న సాయిబాబా, వదిన చిట్టెమ్మ, భార్య బి.వెంకటేశ్వరమ్మ, కుమారుడు వెంకటేష్, కోడలు సుహాసిని, కూతుళ్ల రేణుక, తులసి, లక్ష్మి అల్లుడు వెంకటాద్రి, పెద్దబాబు, చిన్నబాబు, మనుమడు ఉజ్వల్ సాయి, మనుమరాలు భవ్యశ్రీ, జెల్లి శ్రీను, కల్లు నాగన్న, టిడిపి నాయకులు సాకలి నాగన్న, గోవిందు, నందికొట్కూరు నియోజకవర్గం బాల కృష్ణ మోక్షజ్ఞ ఫ్యాన్స్ అధ్యక్షుడు బండారు శ్రీనివాసులు, టిడిపి కార్యకర్తలు, బందు మిత్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాఘవేంద్రస్వామిని దర్శించుకున్న సిఎం ప్రత్యేక వైద్యుడు



**మంత్రాలయం,డిసెంబర్ 5,ప్రభాతవార్త:**
ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై సిఎం చంద్రబాబు ప్రత్యేక వైద్యుడు గురురాజు గురువారం మంత్రాలయం విచ్చేశారు.వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయబద్దంగా స్వాగతం పలికారు.శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు.అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందా వనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు.వీరికి శ్రీమఠం అధికారులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో, ఫల,పుష్ప, మంత్రాక్షి తలతో ఆశీర్వదించారు.వీరివెంట టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, మంత్రాలయం ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి,మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్, రామకృష్ణారెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, సిఐ రామాంజులు,ఎస్ఐలు పరమేష్‌నాయక్,విజయ్‌కుమార్ ఉన్నారు.

# హెబ్బటం గ్రామంలో విషాదం..

**: అనుమానస్పద స్థితిలో తల్లి,కూతురు మృతి..**



**హోళగుంద,డిసెంబర్ 5ప్రభాతవార్త:**
హోళగుంద మండల పరిధిలోని హెబ్బటం గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. అనుమానస్పద స్థితిలో తల్లి,కూతురు మరణించిన సంఘటన గ్రామాన్ని కుదిపేసింది. ఈ సంఘటనపై హోళగుంద ఎస్సై బాల నరసింహులు విచా రణ చేపట్టారు. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# అన్నప్రసాద వితరణ విభాగ పరిశీలన



**శ్రీశైలంప్రాజెక్టు,డిసెంబర్05,ప్రబాతవార్త**
శ్రీశైలదేవస్థానం భక్తుల కోరకు నిర్వహాణా చేస్తున్న అన్నప్రసాద వితరణనలోని భోజనశాల,పాకశాల,కూరగాయలు నిల్వఉంచే కోల్డ్‌స్టోరేజ్ గది,అన్నప్రసాదాల స్టోరు మొదలైన వాటిని శ్రీశైలదేవస్థాణం కార్యనిర్వహాణాదికారి యం.శ్రీనివాసరావు పరిశీలించారు.అన్నప్రసాద వితరణలో వడండుతున ్న రోజువారి వంటవివరాలు మొదలైన వాటిని అడిగితెలుసుకున్నారు. వంటకాలన్నింటిని రుచికరంగా తయారు చేస్తుండాలని పాకశాల సిబ్బందికి సూచించారు.ఈ విషయంపై అధికారులు ఎప్పటికప్పుడు తగు పర్యవేక్షణ చేసు ్తండలన్నారు.భక్తులతో మర్యాదతతో మొలగాలని వితరణ సిబ్బందికి ఆదేశించారు.అన్నప్రసాదాలను స్వీకరించే పలువురు భక్తులతో ముఖాముఖిగా సంభాషించారు.తరువాత కమాండ్ కంట్రోల్ రూమును పరిశీలించి క్షేత్ర పరిదిలో వివిద చోట్ల ఏర్పాటు చేయబడిన సీసీ కెమెరాల వివరాలను ఇంజనీరింగు అధికారులు ఈఓకు వివరించారు.

# నల్లమల అటవీ ప్రాంతంలో నాటుసారా బట్టీలపై.. దాడులు ముమ్మరం

**: 900ల లీటర్ల బెల్లం ఊట ద్వంశం**

**: ఆత్మకూరు ఎక్సైజ్ సిఐ కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో దాడులు**

**: కొట్టాలచెరువు సమీపంలో అటవీ ప్రాంతంలో నాటుసారా బట్టీలు ద్వంశం**





**ఆత్మకూరు,డిసెంబర్05,ప్రభాతవార్త:**
నల్లమల అటవీ ప్రాంతంలోని నాటుసారా తయారి బట్టీలపై ఆత్మకూరు ఎక్సైజ్ శాఖ సిఐ కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని కొట్టాలచెరువు గ్రామ సమీపంలో అటవీ ప్రాంతంలో నాటుసారా బట్టీలను గుర్తించి ఎక్సైజ్‌శాఖ సిబ్బందితో కలసి దాడులను ముమ్మరంగా చేపట్టారు. బట్టీల దగ్గర 900ల లీటర్ల బెల్లం ఊట ద్వంశం చేసి పలువురుపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆత్మకూరు ఎక్సైజ్ సిఐ కిషోర్‌కుమార్ మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఎక్సైజ్ సూపరిడెంట్ రవికుమార్, జిల్లా అసిస్టేంట్ సూపరిడెంట్ వి.రాముదు ఆదేశాలతో నాటుసారా స్థావరాలపై దాడులు చేయడం జరుగుతుందన్నారు. అటవీ ప్రాంతంలో నాటుసారా బట్టీలను ద్వంశం చేసి నాటుసారాను నిర్మూలించే విదంగా చొరవ తీసుకుంటామన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నాటుసారా తయారి అమ్మకాలకు పాల్పడే అక్రమార్కుల వివరాలను ఎక్సైజ్‌శాఖ అధికారుల దృష్టికి ప్రజలు తీసుకోని రావాలని వివరించారు. ఈ దాడులో ఆత్మకూరు ఎక్సైజ్ సబ్ ఇన్స్పేక్టర్లు వీరస్వామి, జగదీష్, సిబ్బంది తదితరులు దాడులో పాల్గోన్నారు.